అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 177 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 04 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు: 15 వెల: రూ. 6/-

## ఇప్పుడు కాకపోతే... మరెప్పుడు



పదవులపై రాని క్లారిటీ

అసంతృప్తిలో కాంగ్రెస్ నేతలు

పరిశీలన పేరుతో హస్తం పార్టీ కాలక్షేపం

విలువైన సమయాన్ని కోల్పోతున్నామంటున్న సీనియర్లు

మంత్రివర్గ విస్తరణకు అడ్డొస్తున్న సామాజిక సమీకరణాలు

డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ లేకుండానే రెండు అసెంబ్లీ సెషన్లు ముగియడం కూడా వారి అసంతృప్తికి కారణమవుతోంది. ఈ రెండు పదవులపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. ఐతే సీఎం రేవంత్‌రెడ్డి కానీ, పార్టీ హైకమాండ్ కానీ ఈ విషయంపై దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదని వాపోతున్నారు ఆశావహులు. ఈ రెండు పోస్టులను మంత్రి మండలి విస్తరణకు లింకు చేసి పెండింగ్‌లో పెట్టడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు సీనియర్ నేతలు.ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ ఆశావహులు మాత్రం డజను మంది ఉన్నారు. మంత్రివర్గ విస్తరణకు ప్రధానంగా సామాజిక సమీకరణాలు అడ్డొస్తున్నాయని సమాచారం.

**ఎడిటర్ అనిల్‌కుమార్ ఆగస్టు 3,** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తోంది. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీలో పదవుల కోసం చాలా మంది నాయకులు ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. అందుకే నామినేటెడ్ పోస్టులను కూడా ఎన్నడూ లేనట్లు వేగంగా భర్తీ చేసింది సీఎం రేవంత్ రెడ్డి సర్కార్. ఐతే? కొన్ని విషయాల్లో స్పీడుగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం? ముఖ్యమైన అంశాలపై ఎడతెగని జాప్యం చేస్తోందని కాంగ్రెస్ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రమంత్రి మండలిలో 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం సీఎంతోసహా 12 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా ఆరుగురికి చాన్స్ ఉన్నా? మంత్రివర్గాన్ని విస్తరించకుండా పెండింగ్‌లో పెట్టారు. ఇక మంత్రి మండలి విస్తరణనే కారణంగా చూపి పీసీసీ చీఫ్‌ను నియమించలేదు. మరోవైపు అసెంబ్లీలో కీలకమైన డిప్యూటీ స్పీకర్, చీఫ్ పదవులను కూడా భర్తీ చేయకపోవడంతో విలువైన సమయం కోల్పోతున్నామని సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పదేళ్ల తర్వాత ఎంతో కష్టపడి అధికారం సాధిస్తే? అధిష్టానం

మిగతా 2లో

## సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

ఈ నెల 16 లేదా 17న మాదిగల సమ్మేళనం

సీఎం రేవంత్‌కు మాదిగ జాతి రుణపడి ఉంటుంది

అసలైన ఆట ఇప్పుడే మొదలైంది

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

2



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ నెల 16 లేదా 17న సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, మాదిగల సమ్మేళనం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

## నాగార్జున సాగర్‌కు 4.94 లక్షల క్యూసెక్కుల భారీ వరద



2

## తిరిగొచ్చేలోగా.. బీఆర్ఎస్ ఆఫీసు కూల్చేయండి..

ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించారు

అక్కడ మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయండి

అధికారులతో మంత్రి కోమటిరెడ్డి

2



జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

## త్వరితగతిన ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలి

నిబంధనల మేరకు భూముల క్రమబద్ధీకరణ

లే అవుట్ల క్రమబద్ధీకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



## 50 వేల కోట్లు లక్ష్యం !

భారీ పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ టూర్

అమెరికా, దక్షిణ కొరియాలో సీఎం పర్యటన

పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 3** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. 10 రోజుల పర్యటనలో భాగంగా అమెరికాతో పాటు, దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగానే శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ముఖ్యమంత్రితో పాటు, మంత్రి శ్రీధర్ భాబు.. అధికారులు బృందం అమెరికాకు బయలు దేరి వెళ్లారు.రాష్ట్రానికి భారీ పెట్టుబడే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన ఉంటుందని ఇది వరకే అధికారులు ప్రకటించారు. మొదట హైదరాబాద్ నుంచి న్యూయార్క్ చేరుకుంటారు. అక్కడ ఆరోజు రోజుల అనంతరం అక్కడి నుంచి నేరుగా దక్షిణ కొరియా వెళ్తారు. అనంతరం అక్కడ పర్యటన ముగించుకొని తిరిగి సీఎం బృందం ఈ నెల 14వ తేదీన ఉదయం హైదరాబాద్‌కు తిరిగి చేరుకుంటారు.ఈ పది రోజుల పర్యాటనలో భాగంగా సీఎం బృందం పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా రూ. 50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా చర్చలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో పెట్టుబడులు పెట్టాలని



అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరపనున్నారు. వీరిలో ప్రముఖంగా అమెజాన్ వైస్ ప్రెసిడెంట్, కాగ్నిజెంట్ సీఈవో, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ సీవోవో, పెప్సీ కో సీనియర్ మేనేజ్‌మెంట్, అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన వారు ఉన్నారు.ఇక ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితోనూ సీఎం భేటీ కానున్నారు. ఈ నెల6వ తేదీ వాషింగ్టన్‌లోని ప్రపంచ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఈ మీటింగ్ ఉండనుంది. మూసీ ప్రాజెక్టుతోపాటు రాష్ట్రంలో చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల గురించి ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం బృందం వివరించనుంది. ఈ ప్రాజెక్టుల్లో ప్రపంచ

## ప్రజల వద్దకే న్యాయం వెళ్లాలి

కేసులతో ప్రజలు విసిగిపోయారు..

సత్వర పరిష్కారాలు కోరుకుంటున్నారు..!

సీజేఐ డీవై చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు..



ప్రజల వద్దకే న్యాయం వెళ్లాలనే ముఖ్య ఉద్దేశమని.. అదే సమయంలో కేసులను తగ్గించడం సైతం లక్ష్యమని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టు కేసులతో ప్రజలు విసిగిపోయారని.. దాంతో సత్వర పరిష్కారాలు కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## 50 వేల కోట్లు లక్ష్యం !

బ్యాంకు భాగస్వామ్యం కావాలని, ఆర్థిక సాయం చేయాలని కోరే అకవాశాలు ఉన్నాయి.ఇక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ కూడా సీఎం సందర్శించనున్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యంపైనా అక్కడి డీన్‌తో మాట్లాడనున్నారు. అనంతరం శాన్‌ఫ్రాన్సిస్కోలోని గోల్డెన్ గేట్ బ్రిడ్జిని సందర్శించనున్నారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టబోయే అంశాలను అక్కడ పరిశీలించనున్నారు. ఇక దక్షిణ కొరియా పర్యటనలో టెక్స్‌టైల్ దిగ్గజ కంపెనీలతో సీఎం సమావేశం కానున్నారు.

## నాగార్జున సాగర్ కు

## 4.94 లక్షల క్యూసెక్కుల భారీ వరద

హైదరాబాద్: నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్‌ఎల్‌బీసీ (ఏఆర్‌ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శణి డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

## తిరిగొచ్చేలోగా..

## బీఆర్ఎస్ ఆఫీసు కూల్చేయండి..

నల్లగొండ: జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కమిషనర్, అడిషనల్ కలెక్టర్‌ను పిలిచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు ఇవాళ వ్యక్తిగతంగా నోటీసులు అందజేసి, తాను అమెరికా వెళ్లి వచ్చే లోగా అంటే ఈ నెల 11వ తేదీలోగా పార్టీ ఆఫీసును కూల్చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. లేదంటే కమిషనర్‌పై కేసు పెట్టి ఎందుకు కూల్చడం లేదో విచారించి జైలుకు పంపించాలని అడిషనల్ కలెక్టర్‌ను ఆదేశించారు. కమిషనర్ ఈ విషయంలో స్పందించకపోతే దగ్గరుండి బీఆర్ఎస్ ఆఫీసు కూల్చే విధంగా బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సూచించారు.ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆఫీసు రేకులను విప్పి పార్టీ అధ్యక్షుడి ఇంటి దగ్గర పెట్టేసి వెంటనే కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ సమీప కాలనీలకు మంచినీటి సరఫరా నిమిత్తం 20 లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా స్త్రీ నిధి భవనం సైతం అక్కడ నిర్మించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.

## సీఎం నిర్ణయం హర్షణీయం

హైదరాబాద్: అప్పట్లో మాదిగ అని చెప్పుకోవడానికి కూడా ఇబ్బంది పడేవారని సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింలు పేర్కొన్నారు. మాదిగలకు ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ తన కంటే చిన్నవాడైనా మాదిగలకు తండ్రి స్థానంలో ఉండి సహాయం చేశాడని, గ్రూప్-1, ఇతర ఉద్యోగాల్లో ఏబీసీడీ అమలు అయ్యేలా చేస్తామని సీఎం చెప్పడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పుడు కాకపోతే... మరెప్పుడు...

జాప్యం చేయడం వల్ల ఆ అధికారాన్ని అనుభవించలేకపోతున్నామని ఎక్కువ మంది నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ లేకుండానే రెండు అసెంబ్లీ సెషన్లు ముగియడం కూడా వారి అసంతృప్తికి కారణమవుతోంది. ఈ రెండు పదవులపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. ఐతే సీఎం రేవంత్‌రెడ్డి కానీ, పార్టీ హైకమాండ్ కానీ ఈ విషయంపై దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదని వాపోతున్నారు ఆశావహులు. ఈ రెండు పోస్టులను మంత్రి మండలి విస్తరణకు లింకు చేసి పెండింగ్‌లో పెట్టడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు సీనియర్ నేతలు.ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ ఆశావహులు మాత్రం డజను మంది ఉన్నారు. మంత్రివర్గ విస్తరణకు ప్రధానంగా సామాజిక సమీకరణాలు అడ్డొస్తున్నాయని సమాచారం. ప్రస్తుతం క్యాబినెట్‌లో లంబాడ సామాజికవర్గానికి అవకాశం దక్కలేదు. లంబాడ సామాజిక వర్గం నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పోటీ పడుతున్నారు. అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం ఇస్తామని గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఆదిలాబాద్, నిజామాబాద్, రంగా రెడ్డి జిల్లాలకు కూడా అవకాశం దక్కలేదు. రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి వంటి సీనియర్‌లు మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావు, ఆదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, ఉమ్మడి నల్లగొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేసులో ఉన్నారు.మంత్రివర్గంలో అవకాశం దక్కని నేతలకు రాజ్యాంగ బద్ధమైన డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్‌గా అవకాశం ఇవ్వాలని చూస్తోంది కాంగ్రెస్. కొందరు సీనియర్లకు, ముఖ్యంగా అవగాహన ఉన్న నేతలకు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పోస్టులను ఇవ్వాలని చూస్తుందట. రంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ మల్ రెడ్డి రంగా రెడ్డి, రామ్మోహన్ రెడ్డిల్లో ఒకరికి మంత్రి పదవి, ఇంకొకరి డిప్యూటీ స్పీకర్ లేదా చీఫ్ విప్ ఇవ్వాలనే ప్రతిపాదన ఉందంటున్నారు. అదేవిధంగా లంబాడ సామజికవర్గం నుంచి మంత్రి వర్గంలో స్థానం ఆశిస్తున్న బాలూ నాయక్‌కు డిప్యూటీ స్పీకర్ చేస్తే ఎలా ఉంటుందనే ప్రతిపాదన పరిశీలిస్తోందంటున్నారు. మరోవైపు సామాజిక సమీకరణలు కుదరకపోతే సీనియర్ నేతలు ప్రేమ్‌సాగర్ రావు, సుదర్శన్ రెడ్డిలలో ఒకరికి ఈ రెండు పోస్టుల్లో ఏదో ఒకటి కట్టబెట్టాలని చూస్తోందంటున్నారు.మొత్తానికి పదవుల భర్తీకి పేర్ల పరిశీలనతోనే పార్టీ కాలక్షేపం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. ఇప్పటికే 8 నెలల సమయం ముగిసిందని.. ఇంకా ఆలస్యం చేయడం వల్ల పార్టీకి నష్టమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ నెల 16 లేదా 17న సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, మాదిగల సమ్మేళనం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో ఇప్పుడే ఆట మొదలైందని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని ఆయన పేర్కొన్నారు. జులై 31న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, ధర్మాసనం తీర్పును అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ జాతి ఎప్పుడూ రుణపడి ఉంటుందని మంత్రి తెలిపారు. బేగంపేటలోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆత్మీయ సమ్మేళనం: ఎస్సీ వర్గీకరణపై కేవలం తీర్పు రాగానే సంతోషపడకూడదని, దేని ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తారో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయాలని మంత్రి రాజనర్సింహ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఈ నెల 16 లేదా 17న మాదిగల సమ్మేళనం పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, అన్ని జాతులతో సమానమని, మాదిగ జాతిని అవమాణిస్తే కండిస్తాం, ఎదురిస్తామన్నారు. సీనియర్ న్యాయవాదులతో సుప్రీం తీర్పు కాపీలను క్షుణ్నంగా పరిశీలించమని చెప్పనున్నట్లు మంత్రి రాజనర్సింహ తెలిపారు. గతంలో ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీలు ఏబీసీడీ వర్గం కరెక్ట్ కాదన్న సుప్రీంకోర్టు, నేడు సమర్థించిందని మంత్రి గుర్తు చేశారు. మాదిగల్లో మార్పు రావాలని, అందరూ సంస్కారవంతులు కావాలని మంత్రి సూచించారు. ఆర్థిక వ్యవస్థ అనేది ఏ ఒక్క వర్గం చేతిలో ఉండకూడదని, అది అత్యంత ప్రమాదకరమని మంత్రి పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం. సుప్రీం తీర్పు కాపీలను క్షుణ్నంగా పరిశీలించడానికి సీనియర్ న్యాయవాదులను నియమించి, దాని సారాంశం ఆధారంగా రాష్ట్రంలో వర్గీకరణ చేపట్టాలని సీఎంకు విన్నవిద్దామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈసమావేశానికి కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఉద్యమ నాయకులు అందరూ హాజరయ్యారు.

# త్వరితగతిన ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలి

హైదరాబాద్: అనేక కుటుంబాలకు లబ్ధి చేకూర్చే లే అవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ ఆర్ ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనల మేరకు భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావివ్వకూడదని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి జిల్లా కలెక్టర్ ఆఫీసు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. పరిష్కారం నోచుకోని దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. లే అవుట్ల క్రమబద్ధీకరణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమోదించబడిన లేఅవుట్ యజమానులకు ఇంటి నిర్మాణం అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సాయపడుతుందన్నారు

# ప్రజల వద్దకే న్యాయం వెళ్లాలి

ఢిల్లీ: ప్రజల వద్దకే న్యాయం వెళ్లాలనే ముఖ్య ఉద్దేశమని.. అదే సమయంలో కేసులను తగ్గించడం సైతం లక్ష్యమని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టు కేసులతో ప్రజలు విసిగిపోయారని.. దాంతో సత్వర పరిష్కారాలు కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు ప్రత్యేక అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. చివరిరోజైన శనివారం జరిగిన కార్యక్రమంలో సీజేఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అదాలత్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తరుచూ కోర్టుల చుట్టూ తిరుగుతూ ప్రజలు విసిగిపోయారని.. దాంతో ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగమైన లోక్ అదాలత్‌లకు ప్రత్యేక పెరుగుతుందన్నారు. కోర్టులో పిటిషన్లు వేసే వారికి న్యాయ ప్రక్రియ ఒక శిక్ష లాంటిదని చీఫ్ జస్టిస్ అభిప్రాయపడ్డారు. దాంతో విసుగు కలించే కేసులను ముగించేందుకు పరిష్కారం కోసం చూస్తారన్నారు. ఈ సందర్భంగా అదాలత్‌లో పరిష్కారమైన పలు కేసులను ఆయన ఉదాహారణగా చూపించారు.

బలమైన పార్టీ అయినప్పటికీ తక్కువ పరిహారంతో కేసును సెటిల్ చేసేందుకు అంగీకరించిన ఓ వాహన ప్రమాదానికి సంబంధించిన కేసును ఈ సందర్భంగా ప్రస్తావించారు. కఠినమైన కోర్టు ప్రక్రియ నుంచి బయటపడాల్సి ఉన్నందున ప్రజలు ఎలాంటి పరిష్కారాన్నైనా అంగీకరించే సందర్భాలు చాలానే ఉన్నాయన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా న్యాయం అందించే ప్రక్రియను వ్యవస్థీకృతం చేయాల్సిన అవసరాన్ని చీఫ్ జస్టిస్ నొక్కి చెప్పారు. లోక్అదాలత్‌లో న్యాయవాదులను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఇద్దరు బార్ సభ్యులతో పాటు ఇద్దరు న్యాయవాదులతో ధర్మాసనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల వద్దకే న్యాయం వెళ్లాలనే ముఖ్య ఉద్దేశమని.. అదే సమయంలో కేసులను తగ్గించడం సైతం లక్ష్యమని వివరించారు. కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా హాజరయ్యారు. భారతీయ సంస్కృతిలో మధ్యవర్తిత్వం ఎప్పటికీ భాగమేననన్నారు. మహాభారతంలో కౌరవులకు, పాండవులకు మధ్యవర్తిత్వం వహించేందుకు శ్రీకృష్ణుడు ప్రయత్నించాడని కేంద్రమంత్రి తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

# చేర్యాల మండల కేంద్ర మున్నూరుకాపు సామాజిక వర్గ కుటుంబానికి అరవై వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం - రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్**

అక్షర విజేత, కొమురవెల్లి: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్ర బండపల్లి ప్రాంత నిరుపేద మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన అనంతుల నరసమ్మ కు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిదుల నుండి అరవై వేల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును బాధితురాలికి వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 6, 5 వ వార్డు ఇన్చార్జులు వెలగల నాగరాజు, వెలగల దుర్గయ్య, 12వ వార్డు యండి కాజా, నాయకులు వెలగల రాజు, బుడిగ రమేష్, తుమ్మలపల్లి శ్రీనివాస్, శనిగారి రవి, తాటిపాముల పర్శరాములు, వెలగల శ్రీనివాస్, పచ్చిమడ్ల ప్రేమ్ కుమార్, బుట్టి బాగయ్య, రాజు గౌడ్ సతీష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భద్రత కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండంసంజీవ్ కుమార్**

అక్షర విజేత కొండపాక కొండపాక జూనియర్ కళాశాల సమస్య పరిష్కరించాలని మా వెంట మీరు ఉండాలని ఎస్ఎఫ్ఐ బృందానికి విద్యార్థులు సమస్యల పత్రాన్ని ఇవ్వడం జరిగిందిభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొండపాక మండల ఆధ్వర్యంలో కళాశాలను సర్వే చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం వెంటనే అమలు చేయాలని అదేవిధంగా అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడతా తాగడానికి కనీసం మంచినీళ్లు లేకపోవడం అదేవిధంగా కాలేజీ పరిసర ప్రాంతాలలో చెట్లు విపరీతంగా ఉండడంతో పాములు వచ్చే ప్రమాదం ఉంది కనీసం వాష్ రూమ్ సరిగ్గా లేవని తక్షణమే పైన సమస్యలు పరిష్కరించాలని కాలేజీకి అటెండర్ లేక విద్యార్థులు క్లాస్ రూమ్ లోకి వారి వారి క్రాస్ రూములకు వారే తాళాలు వేసుకోవడం పరిస్థితి ఉన్నది విద్యార్థులే రూములు క్లీన్ చేసుకుని ఉంటున్నారు కళాశాలకు వెనకాల ఉన్న గోడ కూలిపోవడంతో గ్రామస్తులు కళాశాలకు వచ్చి తాగడం తినడం అని జరుగుతా ఉన్నాయి దీన్నిఅరికట్టడానికి కళాశాల సిబ్బంది అనేకసార్లు గ్రామ సర్పంచికి చెప్పిన వినిపించకపోవడం దయచేసి మా కళాశాల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ బృందానికి లెటర్ ఇవ్వడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో కొండపాక మండల అధ్యక్షుడు వినోద్ అధ్యక్షులు అను కరీం నాయకులు చింటూ క్రాంతి రమేష్ పాల్గొన్న




# మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

అక్షర విజేత కొండపాక కొండపాక మండలంలో ఉన్న వివిధ గ్రామాల స్కూల్ పిల్లలు కాలేజ్ విద్యార్థులు వారి, వారి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల కొందరు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని గత కొద్ది రోజులుగా విద్యార్థులు పరిస్థితిని అర్థం చేసుకుని శనివారం సిద్దిపేట బస్ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది ముఖ్యంగా జప్తి నాచారం గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల కొండపాక ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు, మరియు సిద్దిపేటకు పోయి చదివే విద్యార్థులకు ఆర్ టి సి బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని , వెంటనే ఆర్టీసీ మేనేజర్ %డ% అసిస్టెంట్ మేనేజర్ గార్లను కలిసి కొండపాక మండలం జాప్తినాచారం గ్రామనికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గురించి వినతి పత్రం ద్వారా వారి దృష్టికి తీసుకపోవడం జరిగింది, ఇట్టి సమస్య మీద వారు సానుకూలంగా స్పందిస్తూ మీరు కోరినట్లు అతి త్వరలోనే రూట్ మ్యాప్ చూసి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల కరుణాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# చిగురుమామిడి మండలం లో పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర విజేత: చిగురుమామిడి:చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి, సుందరగిరి, చిగురుమామిడి, సీతారాంపూర్, ముదిమాణిక్యం, అరకాలపల్లి, ఇందుర్తి గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మరణించిన కుటుంబాలను శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి , మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్లు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు ఐరెడ్డి సత్యనారాయణ, దాసరి ప్రవీణ్ కుమార్ ,అయ గ్రామ శాఖల అధ్యక్షులు పూదరి వేణు,ఎండీ కుతుబుద్దీన్, కూన బాలయ్య, చింతపూల నరేందర్ మాజీ ఎంపిటిసి చీల లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ,పచ్చిమట్ల జగన్ అందే సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

అక్షర విజేత కొండపాకతల్లి పాలు బిడ్డకు శ్రేష్టమని హెచ్ ఈ వో హేమచంద్ర అన్నారు.తల్లి పాల వారోత్సవాలలో



భాగంగా శనివారం కుకునూర్ పల్లి కేంద్రంలోని అంగన్ వాడి సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ఆయన హజరై మాట్లాడుతూ తొమ్మిది నెలల గర్భిణీ, బాలింతలు, రెండు సంవత్సరాల పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు శివలింగ్ భాగ్య , సాదుపల్లి పరిపూర్ణ, ఆశవర్కలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ఉత్సవాలు



అక్షర విజేత గజ్వేల్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేపూర్ మండలం తిగుల్ గ్రామంలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో రెండవ అంగన్వాడి కేంద్రం నందు తల్లి పాల ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది.తల్లిపాల అవగాహన మరియు అన్నప్రాసరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల, డి పీ ఓ పీ సరితా శ్రీ, సూపర్వైజర్ రజిత, ఐలేని, ఏ ఎన్ ఏం భాగ్యలక్ష్మి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, రుక్మిణి, కలమ్మ, తల్లులు కిషోరి, బాలికలు, పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



అక్షరవిజేత కోదాడపట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోదాడ ట్రాన్స్కో ఏడీఈ వెంకన్న అన్నారు శనివారం విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం కోరుతూవినియోగదారులతో వ్యాపార సంఘాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు మిల్లర్స్ అసోసియేషన్ వారు తమకు సపరేటుగాఇండస్ట్రియల్ లైను కావాలి అని కోరగా ప్రతిపాదనలు ఉన్నతధికారులకు పంపిస్తామని వారికి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కోదాడ రూరల్ ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు

# నీట్‌లో 331 వ ర్యాంకు..

అక్షరవిజేత,కంగ్టి :సిర్గా అఖిల కంగ్టి.. నీట్ లో 521 మార్కులతో తెలంగాణ లో 3331 వ ర్యాంకు... ఈరోజు కాలోజీ నారాయణ రావ్ హెల్త్ యునివార్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ విడుదల చేసి న రాష్ట్ర ర్యాంకుల్లో ఈమెకు ర్యాంకు దక్కింది



## లాడ్జిలలో అకస్మిక తనిఖీలు

ఇన్స్పెక్టర్ సైదా

**అక్షర విజేత గజ్వేల్**పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్, పట్టణంలో ఉన్న లాడ్జిలను తనిఖీ చేసిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఈ సందర్భంగా లాగ్ బుక్కును



పరిశీలించారు.ఎవరెవరు వచ్చారు ఎప్పుడు వచ్చారు ఎక్కడికి ఎక్కడినుండి వచ్చారు.తదిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ లాడ్జి లలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలను ప్రతిరోజు పరిశీలించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాక్ బుక్కులో రాసిన వివరాలను ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు పంపించాలని తెలిపారు. లాడ్జి కి వచ్చే ప్రతి ఒక్కరి దగ్గర ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోవాలని సూచించారు. లాడ్జిలలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని లాడ్జి నిర్వాహకులను హెచ్చరించారు. పేకాట, జూదం, వ్యభిచారం తదితర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత లాడ్జిల్లా నిర్వాహకులపై ఉంటుందన్నారు.

## పుట్టినరోజు చిన్నారికి బహుమతి అందిస్తున్న ఎన్ ఆర్ ఐ గుల్లపు మచందర్



**అక్షర విజేత,నారాయణఖేడ్ :** ఖేడ్ మండలంలోని ర్యాకల్ గ్రామానికి చెందిన ఎస్ కె ఎస్ ప్లై టీవీ అధినేత వెంకటేష్ కుమారుడి జన్మదిన వేడుకలకు హాజరై బహుమతిని అందించి చిన్నారిని ఆశీర్వదించిన గుల్లపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మెన్ గుల్లపు మచ్చేందర్ ఈ కార్యక్రమంలోఎ యం సి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నెమ్లిమెట్ సర్పంచ్ రెడ్డి, నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రరాం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్,ర్యాకల్ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ జైపాల్ యాదవ్,హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ ఉన్నారు.

## ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన అందెల

జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు

**అక్షర విజేత మహేశ్వరం**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగినటువంటి జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ని శాలువాతో సత్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి శ్రీరాములు, మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని ఇవాళ రంగారెడ్డి జిల్లాలో పార్టీ ఇంత పటిష్టంగా కావడానికి గల ముఖ్య కారణం గత ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి కార్యకర్తలే అని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో పని చేయాలని, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు అయ్యేంతవరకు ప్రజల తరఫున పోరాడుతూనే ఉండాలని, రానున్న ప్రతి స్థానిక సంస్థ ల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని, అలాగే రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 9 మందికి రూ. 4,500 వేల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ? 4,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి ఏఈఈ గెజిటెడ్ అధికారిగా ఎంపిక

**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల గ్రామానికి చెందిన బత్తుల యాదయ్య సరోజ దంపతుల కుమారుడు బత్తుల విజయ్ కుమార్ యాదవ్ ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలలో పంచాయతీరాజ్ శాఖ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఏఈఈ గెజిటెడ్ అధికారిగా ఎంపికయ్యారు. తమ కుమారుడు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ గా ఎంపిక పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా కుమారుడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతూ చిన్నప్పటినుంచి విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ బీటెక్ పోటీ పరీక్షలో 154 వ ర్యాంకు సాధించి, ఎంటెక్ 4 వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ నిర్వహించిన ఉద్యోగ పోటీ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ గా ఉద్యోగం సాధించడం పట్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విజయ్ కుమార్ యాదవ్



మాట్లాడుతూ... ఏఈఈ ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ రైతు బిడ్డను అయిన నేను మా తల్లిదండ్రుల కష్టాలను చూసి ఈ జీవితంలో ఏదైనా సాధించి తల్లిదండ్రులను సంతోష పరచాలని అనుకున్నానని అనుకున్నట్టుగానే ప్రణాళిక ప్రకారం చదువుతూ కష్టపడుతూ ఉద్యోగం సాధించానని తెలిపారు. నా ఎదుగుదలకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పీ.హెచ్.డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించాలని కోరిక ఉందని అన్నారు.

## మానవాళి పై పురుగు మందుల దుష్ట భావాల వివరణ లపై అవగాహన

వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.**కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కాకరపల్లి గ్రామంలో మానవాళి పై పురుగు మందుల దుష్ప్రభావాల వివరణ పై అవగాహన సదస్సు జరిగినది. శనివారం రైతులకు, వ్యవసాయ శాఖ సహాయకులకు అవగాహన కల్పిస్తూ నివారణ చర్యల కోసము వ్యవసాయాధికారి ఏవో చంద్రశేఖర్ తెలియజేశారు. జి .ఏ. పి- పొలంబడి అనే అంశంపై గుడ్ అగ్రికల్చర్ యాక్టివిటీలో భాగంగా రైతుల కోసం గ్రామసభ ఏర్పాటు చేశారు. రైతులకు, రైతు సేవ కేంద్రం సిబ్బందికి నారుమడి యాజమాన్యం మరియు ప్రధాన పొలంలో వేసిన నాటుల్లో ఎరువులు యాజమాన్యం అంశాలపై, ప్రధాన పొలంలో మరియు నారుమడిలో చీడపీడల నివారణ కోసం పిచికారి చేసినప్పుడు మానవని శరీరంపై పురుగు మందుల విష ప్రభావం డిమో మరియు సిలింద్రి నాశిని సుడోమస్ తో నారుమడిలో మరియు ఊడ్చేముందు వరి నారు కట్టలు ముంచి ఉడుపులు( నాట్లు) చేయడము 45రోజుల వరకు ఎటువంటి తెగులు రాకుండా కాపాడుకోవచ్చు వ్యవసాయ అధికారులు తెలియజేశారు. అనంతరం పొలంబడి గ్రామసభలో రైతులకు జీవన ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి వెంకటేశ్వరరావు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఈఓ శివకుమారి, వి ఏ ఏ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




3. మానవాళి పై పురుగుమందుల దుష్ప్రభావాల వివరణ

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

**అక్షర విజేత /ఏలూరు జిల్లా /బుట్టాయిగూడెం:** బుట్టాయిగూడెం మండలంలోని బూసరాజుపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఏపీ. ఆర్ .జె .సి నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు విచ్చేసినటువంటి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన కుమారి %ఖ.నా.=%. తేజస్వి గారు మాట్లాడుతూ ర్యాగింగ్ అంటే మీకు తెలుసా అని విద్యార్థులను అడగగా తెలియదని సమాధానం ఇవ్వగా ఇప్పుడు మీకు తెలియకపోయినా ఉన్నత చదువులకు వెళ్ళినప్పుడు ఆయా కళాశాలలలో ఉన్నటువంటి సీనియర్ విద్యార్థులు జూనియర్ అయినా మిమ్ములను ర్యాగింగ్ చేస్తారని, అటువంటప్పుడు మీరు ఆ ధైర్య పడవద్దు అని, ధైర్యంగా ఉండాలని అటువంటి సంఘటనలు జరిగినప్పుడు కళాశాల యాజమాన్యానికి మరియు తల్లిదండ్రులకు చెప్పాలని అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి అయినటువంటి శ్రీ %జ=%. కిషోర్ కుమార్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని ప్రతి ఒక్కరి దగ్గర సెల్ ఫోన్ తప్పనిసరి అయిందని , ఆ విజ్ఞానాన్ని మనం మంచి కోసం ఉపయోగించాలి తప్ప , చెడు పనులకు ఉపయోగించకూడదని చట్టాలపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై వెంకన్న గారు మాట్లాడుతూ బాలికల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తించిన ఎడల అట్టి వారిపై ఫోక్సో చట్టం కింద కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు . ఈ కార్యక్రమంలో %వీ%. శ్రీనివాసరావు (బార్ ప్రెసిడెంట్), %ఖ%. ఏసుబాబు




(బార్ మెంబర్), హై స్కూల్ ప్రిన్సిపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

అక్షర విజేత

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవాలు బలి

11 కెవి స్టే వైరు తగిలి సూడి ఆవు మృతి



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామంలో విద్యుత్ వైర్లు మనుషులకు తగిలేటట్టు వేలాడుతూ ఉంటున్నాయి. రైతులు కూలీలు పొలాల్లోకి వెళ్లాలంటే వాటిని గమనించకుండా వెళితే అంతే సంగతులు పశు వులు మేతకై వెళ్లి ఆ వైర్లకు తగిలి మృత్యువాత పడుతున్నాయి. వేదాంతపురం గ్రామంలో దివి నాగేశ్వరరావు (నాగు) అనే రైతుకు చెందిన సూడి ఆవు మేత కొరకు వెళ్లి మేత మేస్తున్న సమయంలో 11 కెవి స్టే వైర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది తన ఆవు విలువ 50 వేల రూపాయలు ఉంటుందని ఆ రైతు ఆవేదన చెందుతున్నాడు. ఆ వేలాడే వైర్లు ఎండాకాలంలో విద్యుత్ శాఖ అధికారులు మరమ్మత్తులు చేసి ఉంటే ఇలాంటి ఘోరాలు జరిగేవి కావని ఇకనైనా పై అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

– స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:వన మహోత్సవం సమాజంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో మొక్కలు పెంచడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడవచ్చు నని మనం మొక్కను రక్షిస్తే అది మనను మన కుటుంబాన్నీ రక్షిస్తుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. బ్యాంక్ ఉద్యోగులు అధికారులు తమ పనిచేస్తున్న శాఖల్లో తమ ఇండ్లలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన సూచించారు. తమ పిల్లలకు మొక్కల పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమ బ్యాంక్ అన్ని శాఖలు వన మహోత్సవ కార్యక్ర మంలో పలుపంచుకుంటాయని వివరించారు. రమేష్ కుమార్, శ్రీనివాస రావు, అబ్దుల్ ఇజాజ్ హమీద్ ఖాన్, రీజినల్ ఆఫిస్ అధికారులు, సిబ్బంది, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా కలకొండ రవీందర్ రెడ్డి

కోహెడకోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కలకొండ రవీందర్ రెడ్డి, బాధ్యతలు స్వీకరించారు, ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా కరీంనగర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసిన కలకొండ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు .ఇంతకుముందు పనిచేసిన ప్రిన్సిపాల్ ,గుర్రం రవీందర్ రెడ్డి పెద్దపల్లి బాలుర కళా శాలకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీక రించిన ప్రిన్సిపాల్ నుకళాశాల సిబ్బంది సన్మానించారు.

## ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

అక్షర విజేత సిద్దిపేటపోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలకుంట కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట ఏసీపీ మధు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.శనివారం రోజు సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ కార్యక్రమంలో కాలకుంట కాలనీ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు మట్లాడుచు ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల జూలై 1 నుండి భారతదేశ వ్యాప్తంగా నూతన చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ జీరోకాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు.25 మోటార్ సైకిల్ మోటార్ సైకిల్ ను సీజ్ చేయడం జరిగింది వాటికి సంబంధించిన పేపర్లు చూపించి తీసుకొని వెళ్లవచ్చని తెలిపారు.రెండు ఆటోలు, ఒక ట్రాక్టర్ సీట్ చేయడం జరిగింది వాటికి సంబంధించిన పేపర్లు చూపించి తీసుకొని వెళ్లవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్



వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు. శనివారం రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన9 వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సి ఆర్ పి పోర్టల్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ స్కైబర్ క్రైమ్ గౌట్ ఇన్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దుబ్బాక సీఐ శ్రీనివాస్, వన్ టౌన్ ఎస్ఐ నర్సింహారావు, మరియు ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుందాం.

రంగా రెడ్డి జిల్లాలో షాద్నగర్లో హ్యూమన్ రైట్స్ మహిళలకు నియామకం పత్రాలు అందజేసిన అద్వకేట్ వంశీకృష్ణ

హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపెల్లి హుస్సేన్ పిలుపు.

రంగారెడ్డి జిల్లా బ్యూరో(అక్షర విజేత, ఆగష్టు -03):షాద్ నగర్ ఆగస్టు 3 శనివారము రంగా రెడ్డి జిల్లా లో ఈ రోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా నియోజకవర్గ ప్రెసిడెంట్ సి ఎచ్ గోపాల్ అధ్యక్షతన సమావేశనికి ముఖ్య అతిగా వచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ హై కోర్ట్ అద్వకేట్ వేల్పురి వంశీకృష్ణ చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ,సమాజంలో సమస్యల గురించి స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని అన్నారు, ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథంతో పనిచేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పాతపల్లి సాయిరాం, గైడెన్స్ అడ్వైజర్ బి కే వీరయ్య, రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలయ్య,నందిగామ మండల ప్రెసిడెంట్ మహిళా విభాగం గడ్డం స్వరూప, వైస్ ప్రెసిడెంట్ మంజుల, షాద్నగర్ జనరల్ సెక్రెటరీ మాధవి లత, కొత్తూరు మండలం ప్రెసిడెంట్ పి శంకర్, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి వైద్య ఖర్చులకు 25000 ఆర్థిక సహాయం

అక్షర విజేత, గోపాలపురం గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు కృష్ణ కుమారుడు. లిఖిత్ కిరణ్ శరత్ కి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నారికి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం దుద్దుకూరు తెలుగుదేశం నాయకులు ముళ్ళపూడి దొరాజీ చౌదరి ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



# ఎల్ఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రెగ్యులేషన్ పట్టాలు ఇవ్వాలి



**అక్షర విజేత సిద్దిపేట**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయబద్ధమైన వాటికి రెగ్యులేషన్ పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్కమార్క మల్లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు హైదరాబాదు నుండి రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్కమార్క మల్లు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ గూర్చి చాలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి త్వరితగతిన అప్లికేషన్ పెట్టుకున్న న్యాయబద్ధమైన వాటికి రెగ్యులేషన్ పట్టాలను అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2020లో తీసుకువచ్చింది అని ఉదాశినత వైఖరితో తీసుకోవద్దని ప్రస్తుతం మా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలాగే ప్రభుత్వ భూముల, చెరువులను ప్రభుత్వ వ్యవస్థలకు గాను రెగ్యులర్ పట్టా చేయడం కు అధిక ప్రాధాన్యతగా తీసుకుంది. దీనికి గాను అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియలు చాలా ఏకాగ్రతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ
ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్ఆర్ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలు సమర్పించాలని అన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి స్థాయిలో పరిష్కరించె అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సముద్రత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ధనం పచ్చదనం పై పంచాయతీ సెక్రెటరీలకు అవగాహన కార్యక్రమం

**అక్షర విజేత, శంకర్ పల్లి** స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రేపటినుండి ఈనెల తొమ్మిదో తేదీ వరకు ప్రతినిత్యం నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ నిర్వహించారు. ఈనెల 5వ తేదీన అంటే సోమవారం గ్రామస్థాయి, నాయకులతో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని తదనంతరం ఇళ్లల్లోని చెత్తని సేకరించి కంపోస్టు తయారు చేసేందుకు సిద్ధం చేసుకోవాలని, పారిశుద్ధము మొక్కల పెంపకము, తదితర అంశాలపై విద్యార్థులతో వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించాలని, రెండో రోజు తాగునీటి వనరులను శుభ్రపరచాలని, ఇంకుడు గుంతలు లేని ఇళ్ల వద్ద వాటి నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి చెరువులు కుంటలు, కలుషితం కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆయన సూచించారు, మూడో రోజు కార్యక్రమాలలో భాగంగా తాగునీటి చేతిపంపులు, పైప్ లైన్ల వద్ద మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నాలుగో రోజు సీజనల్ వ్యాధులు డెంగీ మలేరియా వంటి వాటిపై అవగాహన కల్పించాలని, అనిమల్ బర్త్ కంట్రోల్ ఎబిసి సెంటర్ ఏర్పాటు చేయాలని, తదితర అంశాల పైన పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఏపీవో, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య గారి 4 వర్ధంతి సభ

**సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో**

**అక్షరవిజేత:-భూర్గంపహాడ్,** సుందరయ్య నగరంలో యాస్కె ఆబిదా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు రాజయ్య గారి పటానికి పూలమాల ఏసి జోహార్లు అర్పించారు అదేవిధంగా మాట్లాడుతూ సున్నం రాజయ్య భద్రాచలం నియోజకవర్గం అనేది కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ కార్యక్రమంలో పాల్గొనేవారు పోడు భూములు పట్టాలు వచ్చే అంతవరకు పోరాటం చేసేవారని పోలవరం ముంపు గ్రామ ప్రజలకు ప్యాకేజీ ఇచ్చే అంతవరకు పోరాటం చేశారని ప్రజల తరపున 2016లో పోలవరం దాకా పాదయాత్ర చేశారని అసెంబ్లీకి రాజయ్య వస్తున్నారు అంటే అధికార పార్టీకి దడ పుట్టేదని ప్రజల సమస్యల్ని ఎక్కడ లేవనెత్తి ప్రభుత్వాన్ని ఇరకటంలో పెడతారో అని ప్రభుత్వానికి ఆందోళన కలిగించే విధంగా అసెంబ్లీలో మాట్లాడేవారని అసెంబ్లీకి ఆటోలో కూడా ప్రయాణం చేశారని అనేక విషయాలు పైన సిపిఎం పార్టీకి అండగా ఉండేవారని మహామారి కరోనా వల్ల మరణించారని రాజయ్య గారికి ఘనంగా నివాళులు అర్పించాం ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన కనకం వెంకటేశ్వర్లు విలాసాగర్ రజిని కౌవులూరి నాగమణి కమటం మరియమ్మ మీనా చంద్ర విజయ లక్ష్మి రామా ప్రియాంక వెంకట్ లక్ష్మి చందర్రావు కుమార్ బందెల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో గంటపాటు స్పోర్ట్స్ పీరియడ్

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్ ఉండేలా విద్యా శాఖకు ఆదేశాలిస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.గ్రామాల్లోని క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తెచ్చి, ఆగస్ట్ 15, జనవరి 26న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలపోటీలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, నిత్యం గంట స్పోర్ట్స్ పీరియడ్ పెట్టాలని ఎమ్మెల్సీలు ఆయన దృష్టికి తేవడంతో ఈ ప్రకటన చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**అక్షర విజేత / పెంట్లవెల్లి** పెంట్లవెల్లి మండలం గోపాలపురం గ్రామంలోని మొదటి అంగన్వాడి సెంటర్లో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కృష్ణవేణి మాట్లాడుతూ, తల్లిపాలే చిన్నపిల్లలకు శ్రేయస్కరమని అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించాలని బిడ్డలకు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై బాలింతలకు అవగాహన కల్పించారు అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు పుష్టిగా బలంగా ఉంటారని తెలిపారు చిన్నారులకు కచ్చితంగా ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని దాంతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గడానికి పోషకాలతో కూడిన పోషకాహారం పాలు గుడ్డు చిరుధాన్యాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా బాలింతలు పిల్లలకు పోషకాలతో కూడిన బాలామృతం అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు మరియు పిల్లలు స్థానికులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**తల్లి ముర్రు పాలే బిడ్డకు ఆరోగ్యం.**



**అక్షర విజేత, మహాదేవపూర్:**మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్- 1 లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్ విజయ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే చిన్నపిల్లలకు శ్రేయస్కరమని అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించాలని. బిడ్డలకు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు పుష్టిగా బలంగా ఉంటారని తెలిపారు. చిన్నారులకు కచ్చితంగా ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని దాంతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గడానికి పోషకాలతో కూడిన పోషకాహారం పాలు గుడ్డు చిరుధాన్యాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా బాలింతలు పిల్లలకు పోషకాలతో కూడిన బాలామృతం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అక్షరాభ్యాసం హ్యాండ్ శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్ విజయ ఏఎన్ఎం సుజాత ఆశా వర్కర్ సుజాత గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు స్థానికులు పాల్గొన్నారు.

# ఎన్వీరమణను కలిసిన మందా

**హైదరాబాద్, ఆగస్టు 3** సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ బృందం సమావేశం అయింది. మంద కృష్ణ నేతృత్వంలో బృందం ఎన్వీ రమణ నివాసంలో ఆయనను కలిశారు. సుదీర్ఘ కాలం కోర్టుల్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని జస్టిస్ ఎన్వీ రమణ సీజేఐగా ఉన్న సమయంలోనే ఎస్సీ వర్గీకరణ పిటిషన్లను విస్తృత ధర్మాసనానికి సిఫారసు చేశారు. అందుకే ఆయనకు మందకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు

## బ్యాంకులో దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-దహెగాం మండలకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్లో శుక్రవారం రాత్రి దొంగతనానికి యత్నం జరిగింది దహేగాం ఎస్సై కందూరి రాజు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ స్టాఫ్ ప్రతిరోజూ లాగే సాయంత్రం 7.45 కు బ్యాంక్ క్లోజ్ చేసి వెళ్లిపోయారు.బ్యాంక్ మేనేజర్ నవీన్ కు బ్యాంకులో దొంగలు పడ్డారని రాత్రి 1.30 గంటలకు బ్యాంక్ బిల్డింగ్ ఓనర్ దగ్గర నుండి ఫోన్ రావడం తో బ్యాంక్ స్టాఫ్ తో కలిసి బ్యాంకు కు చేరుకునే సరికి బ్యాంకు తలుపులు పగలగొట్టి ఉండడం తో పోలీసులకు సమాచారమందించారు బ్యాంకులో ఎటువంటి డబ్బు కనబడకపోవడంతో దొంగ బయటకెళ్ళిపోయాడు పోలిసులు ఘటన స్థలానికి చేరుకొని సీసీ టీవీ లో రికార్డ్ అయిన దృశ్యాలను పరిశీలించడం ద్వారా దొంగను గుర్తించడం జరిగింది నిందితుడు దహేగాం మండలంలోని చిన్న ఐనం గ్రామానికి చెందిన అల్లకొండ రమేష్ గా గుర్తించారు బ్యాంక్ మేనేజర్ నవీన్ ఇచ్చిన పిర్యాదు తో కేసు నమోదు చేసి దొంగను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై పేర్కొన్నారు సంఘటనా స్థలాన్ని డీఎస్పీ కరుణాకర్ పరిశీలించారు

## సిద్దిపేట లాడ్జిలలో అకస్మిక తనిఖీలు




అక్షర విజేత సిద్దిపేటపోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట, పట్టణాలలో ఉన్న లాడ్జిలను సంబంధిత పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో లాగ్ బుక్కును పరిశీలించారు ఎవరెవరు వచ్చారు ఎప్పుడు వచ్చారు ఎక్కడికి ఎక్కడినుండి వచ్చారు తదిత రికార్డులను పరిశీలించారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఈ కార్యక్రమంలో ఇరువురు అధికారులు మాట్లాడుతూ లాడ్జి లలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు సీసీ కెమెరాలను ప్రతిరోజు పరిశీలించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాక్ బుక్కులో రాసిన వివరాలను ప్రతిరోజు పోలీస్ స్టేషన్కు పంపించాలని తెలిపారు. లాడ్జి కి వచ్చే ప్రతి ఒక్కరి దగ్గర ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోవాలని సూచించారు. లాడ్జిలలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని లాడ్జి నిర్వాహకులను హెచ్చరించారు. పేకాట, జూదం, వ్యభిచారం తదితర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత లాడ్జిల్లా నిర్వాహకులపై ఉంటుందన్నారు.

## ఆర్ఆర్ఆర్ సర్వేను అడ్డుకున్న రైతులు

మెదక్మెదక్ జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు సర్వేకు అడుగడుగున అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నెల రోజుల్లో పది సార్లు సర్వేను రైతులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో సిఆర్పిఎఫ్ పోలీస్ బలగాలు భారీగా మొహరించారు. నర్సాపూర్ (మం) రెడ్డిపల్లి వద్ద ఆర్ఆర్ఆర్ సర్వేను రెడ్డిపల్లి,చిన్నచింతకుంట రైతులు అడ్డుకున్నారు. సర్వే చేస్తున్న ఆర్డీవోతో వాగ్వాదానికి దిగి బైఠాయించారు. ఆర్ఆర్ఆర్ లో కోల్పోతున్న భూములకు భూమే ఇవ్వాలని రైతులు పట్టుబడుతున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.**

అక్షర విజేత దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలో నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జాబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించి నిరుద్యోగుల కళ్ళల్లో ఆనందాలను నింపిన సందర్భంగా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కాక రమేష్ ఆద్వర్యంలో. సీఎం రేవంత్ రెడ్డి. చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. గత పది సంవత్సరాలుగా బి ఆర్ యస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నోటిఫికేషన్ లు ఇవ్వకుండా, అరకొర ఇచ్చిన నోటిఫికేషన్ లకు పేపర్ లికేజీలు చేస్తూ నిరుద్యోగులకు తీవ్ర నిరాశ కలగచేసి అనేకమంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం అయింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రధానంగా నేడు నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ అసెంబ్లీ లో ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క. చేతుల మీదుగా ఇరవై రకాల డిపార్ట్మెంట్ లకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నా నిబద్ధత ఎంతో హర్శించదగిన విషయమని కాక రమేష్ కొనియాడారు. ఇప్పటికే నిరుద్యోగులకు వైద్య,విద్య,పోలీసు శాఖలో నోటిఫికేషన్



లు విడుదల చేసి పరీక్షలు సజావుగా నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తూ నిరుద్యోగుల పక్షాన అండగా నిలబడి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణకి. నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్న యువజన కాంగ్రెస్ పార్టీ దమ్మపేట మండల అధ్యక్ష అభ్యర్థి కాక రమేష్. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొండ్రు శ్రావణ్, పొట్ట వెంకటరావు,కొండ్రు సాయి, కోర్స శ్రావణ్, మోకాళ్ల వితేజ్, కూరం సతీష్, వళ్లేపు రాజు, శివనాగ రాజు, సోయం చరణ్, దిలీప్,సాయి పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఆకలి కేకలు తీర్చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అంటే విద్య ఒకటే ప్రామాణికమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు శనివారం జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా పాఠ్యపుస్తకాల ను విద్యార్థులకు పంపిణీ చేశారు విద్యార్థిని విద్యార్థులు బహు దూరం నుండి కాలేజీకి వచ్చి వెళ్లడం వల్ల చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని మండల కేంద్రంలో హాస్టల్ వసతి లేక పలు సమస్యలు పడుతున్నామని మాకు హాస్టల్ వసతి కల్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే స్పందించి నేటి నుండి హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కాలేజీ సిబ్బంది విద్యార్థులకు ఆటలు ఆడడానికి తగినన్ని సదుపాయాలు లేక అల్లాడుతున్నరని శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు తన సొంత ఖర్చులతో ఆట సామాగ్రిని త్వరగాతినఅందిస్తానని వాగ్దానం చేశారు గత ప్రభుత్వంలో కోట్ల రూపాయల తో పనులు మొదలుపెట్టి వదిలివేసిన స్పోర్ట్స్ కట్టడాన్ని త్వరలో పూర్తి చేసేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు పూర్వ విద్యార్థులు విప్పర్తి అఖిల,,మడకం సాయి ,ఎం పవన్



కిషోర్ ,శ్రీగల వెంకటలక్ష్మి వీరి వలె మీరు కూడా జిల్లా, రాష్ట్రాల్లో, ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సాయి మధు సాయి షార్ట్ రాతి, చట్రత్తి ప్రసాదు, కాలేజీ ప్రిన్సిపాల్ బొరగం సతీష్, డి ఈ ప్రసన్నకుమార్, సి బి రాజేష్ కుమార్, బి బంగారు బాబు ,వి ఆంజనేయులు, కళాశాల సిబ్బంది.ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అధిక మొత్తంలో పాల్గొన్నారు

## భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

**ఎంపీ పురందరేశ్వరి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు.**

అక్షర విజేత, గోపాలపురం భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం, గోపాలపురం మండలం లో శనివారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో, ఎర్ర కాలువ, కొవ్వాడ కాలవ, తాడిపూడి కాల్వ ద్వారా వర్షాలకు పంట పొలాలు ముంపు కు గురవుతున్నాయని. ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూస్తామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు సలహా సూచనలతో ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా పరిష్కారం చేయాలని, అధికారులను కోరారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగినన్ని నిధులు వెచ్చించి ఈ పంట పొలాలు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నా ద్వారా కూడా వీటి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆండ్రు అనిల్, తెలుగుదేశం నాయకులు, గన్ని మని హరికృష్ణ, గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్. దొడ్డిగర్ల సువర్ణ రాజు, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు, దున్న సుమన్ బాబు, జిల్లా అధ్యక్షుడు బొమ్మల దత్తు, ముళ్ళపూడి దొరైజి చౌదరి, టిడిపి గ్రామ అధ్యక్షుడు, కొట్టూరు ధ్రువ కాంత్, గోపాలపురం, దేవరపల్లి మండలాలకు చెందిన, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## ఆలేరులో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట..ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన సుమారుగా 800 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి అందజేయడానికి కృషి చేస్తున్నామని బీర్ల ఎలిగే తెలిపారు ఆపదలో ఉన్న వారికి కూడా ఎల్ఓసి చెక్కులను అందజేయడం జరుగుతుందని తెలిపారు యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన చెక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఎల్ఓసి చెక్కులతో పాటుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా అందజేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన పుల్లం వెంకట నరసయ్య గౌడ్

**రగడ సానుభూతి తెలిపిన కొమరవెల్లి మండల గౌడ సంఘం**



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చల గ్రామానికి చెందిన పుల్లం వెంకట నర్సయ్య గౌడ్ శుక్రవారం రోజున సాయంత్రం మర్రిముచ్చల గ్రామంలో చేర్యాల నుండి సిద్దిపేటకు పోవు రోడ్డు ప్రమాదంలో కారులో వచ్చిన డ్రైవర్ దామర్ల బాబు, శివ ప్రకాష్ లు అతివేగంగా కారులో వచ్చి వెంకట్ నర్సయ్యను గుద్ది గాయపరచగా సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా తలకు కాళ్లకు బలమైన గాయాలు తగలడంతో హైదరాబాదులో గల గాంధీ ఆసుపత్రికి తరలించగా శనివారం రోజున గాంధీ హాస్పత్రిలో మరణించాడు. ముందు రోజున కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు వచ్చి బైక్ ర్యాలీలో పాల్గొని సమావేశంకు హాజరయ్యారు, కానీ శనివారం రోజున పరమపదించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రం తరఫున కొమురవెల్లి మండల కమిటీ తరపున ఆయనకు కొమురవెల్లి మండల గౌడ సంఘం వారు ప్రగడ సానుభూతి తెలిపారు.

## ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**ఎస్సి 57 ఉపకులాల ఉద్యోగుల సంఘం రాష్ట్రకార్యదర్శి పిన్నింటి రత్నం**



**అక్షర విజేత, కొమురవెల్లి:** ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఏబీసీడీ వర్గీకరణకోసం మూడు దశాబ్దాలుగా దండోరా ఉద్యమం అసమాన అలుపెరుగని పోరాటాలతో నేడు సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగ ఉపకులాలు హర్షాతిరేకాలు వెలుబుచ్చుతున్నాయని పిన్నింటి రత్నం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య బారతదేశంలో రిజర్వేషన్ పలాలు సమానంగా అందక విద్య, ఉద్యోగాలకు, రాజకీయ రంగాలకు దూరమై ఒకతరం వెనుకబడిన కులాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు, ఎస్సి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ వెనుకబడిన ఉపకులాలకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలని ఎస్సి కులగణన త్వరగా చేపట్టి అందరికి సమాన న్యాయం చేయాలని జనాభా దామాషా ప్రకారం శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని ప్రభుత్వాన్ని కోరుతూ భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం చరిత్రత్మకమైన తీర్పు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## రాజన్నసన్నిధిలో బ్రేక్ దర్శనం

**రాజన్న సిరిసిల్ల**దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం నుండి బ్రేక్ దర్శనం అందుబాటులోకి రానుంది. శ్రావణ మాసం మొదటి వారంలోనే బ్రేక్ దర్శనాలను ప్రారంభించేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే యాదాద్రి ఆలయంలో బ్రేక్ దర్శనాలను పరిశీలించారు. బ్రేక్ దర్శనం టికెట్ ధరను రూ. 300గా నిర్ణయించగా, పదేళ్ల లోపు చిన్నా రులను ఉచితంగా అనుమతిస్తామని, ప్రతీ రోజూ ఉదయం 10.15 నుంచి 11.15 గంటల వరకు ఒకసారి, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు మరోసారి బ్రేక్ దర్శనం కల్పించనున్నారు.

## మాదిగ అమరుల త్యాగ ఫలితమే ఎబిసిడి వర్గీకరణ.

**సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం.**

**మీడియా కృషి ఎంతో ఉంది.**

**టిఎంఆర్పిఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ వెల్లడి.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో(అక్షర విజేత,ఆగష్టు-03)**ఉద్యమాన్ని ప్రభుత్వ యంత్రాంగానికి వివిధ రాజకీయ పార్టీలకు మరియు సమాజానికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కృషి ఎంతో ఉందన్నారు టిఎంఆర్పిఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ..ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,,గత 30 సంవత్సరాలుగా ఎస్సీలలో ఉన్నటువంటి ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని టీఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ధర్నాలు రాస్తారోకలు మరియు అనేకమంది జైలుకు వెళ్లి, అనేక ఇబ్బందులు ఎదుర్కొని అమరులయ్యారని మరియు దండోరా జెండాను చేతపట్టి అనేక ఉద్యమాలను విజయవంతం చేయడంలో మాదిగలు నిర్వీర్యంగా పనిచేశారు, ఈ యొక్క పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మస్థానం ఇచ్చిన తీర్పు,ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ న్యాయమైనదని ఎస్సీ ఎస్టీ ఉపకులాలకు విద్య ఉద్యోగ రంగాలలో అన్యాయం జరుగుతుందని వీరికి ఏబిసిటీ వర్గీకరణ ద్వారానే న్యాయం జరుగుతుందని ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రతక ఘట్టమన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తూ,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ ఓ ప్రకటన తెలిపారు..

## అతిథులను రెన్యువల్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

**గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్ విజ్ఞప్తి.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో(అక్షర విజేత, ఆగష్టు -03):**తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథ్యాపకులను ఆగస్టు నుండి కంటిన్యూయేషన్ కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు యొక్క ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి,సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచామని గుర్తు చేశారు.చక్కటి రిజల్ట్స్ ని తెప్పించామని,విద్యార్థులు తల్లిదండ్రుల మరియు అధికారం నుండి ప్రశంసలు పొందుతున్నామని తెలిపారు.జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు.అలాంటి మమ్మల్ని సుపర్ న్యూ మరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత సదానంద గౌడ్ విజ్ఞప్తి చేశారు...

## కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలి.

**అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలి.**

**అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటు పై సమావేశం.**

**మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి,సీడీపీఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక.**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో(అక్షర విజేత,ఆగష్టు-03):**జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమవేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి,సీడీపీఓలతో అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, జిల్లాలో 1600 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని,జిల్లాలో 7 ప్రాజెక్టుల ద్వారా 95 వేల మంది పిల్లలకు,18 వేల మంది బాలింతలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు సదుపాయం,మరుగుదొడ్ల నిర్మాణలకై కేటాయించిన నిధులను సద్వినియోగం చేసి కావలసిన త్రాగునీరు సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణలను త్వరితగతిన పూర్తి చేసేలా సీడీపీఓలు బాధ్యతగా పని చేయాలని అన్నారు.ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడ్ పనులను కూడా పూర్తి చేయాలని అన్నారు.ప్రాజెక్టుకు ఒకటి చోప్పున ఈ నెల 15 వరకు త్రాగునీరు సదుపాయం,మరుగుదొడ్ల నిర్మాణలు,అప్ గ్రేడ్ పనులు పూర్తి అయ్యేలా సీడీపీఓలు చొరవ చూపాలని తెలిపారు.సీడీపీఓలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పనులను స్వయంగా పర్యవేక్షించాలని,సీడీపీఓలు ఇంజనీర్ అధికారులు సమిష్టిగా కలిసి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మజా రమణ,మహేశ్వరం,ఇబ్రహీంపట్నం,హయాత్ నగర్,ఆమన్ గల్,శేరిలింగంపల్లి,షాద్ నగర్,చేవెళ్ళ సీడీపీఓలు,ఇంజనీర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట జిల్లాలో ఉన్న రిజర్వాయర్ లకు నీటిని విడుదల చేయండి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాశారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న అంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు ఎండిపోతున్నాయని లేఖలో పేర్కొన్నారు. మరో వైపు వర్షాలు పడక పంటలు వేయాలా వద్దా అనే అయోమయంలో ఉన్నారు. రాజకీయాలు పెక్కనపెట్టి మిడ్ మానేరు నుంచి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేసి కాల్వల ద్వారా ఆయకట్టుకు నీళ్లు అందించాలని కోరారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ హరీశ్.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్లో 3.32 టీఎంసీల నీరు ఉండగా ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక్ సాగర్లో 2.38 టీఎంసీలకు 0.67 టీఎంసీలు, మల్లన్న సాగర్లో 18 టీఎంసీలకు 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్లో 4.5 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. 10 టీఎంసీలు. ఒకవైపు రిజర్వాయర్లలో నీరు లేకపోవడం, మరోవైపు వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయ పరిస్థితితో రైతులు అవస్థలు పడుతున్నారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల్లో సాగు విస్తీర్ణం కూడా తగ్గింది. కావున రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లకు నీటిని పంపింగ్ చేసేలా వెంటనే ఇరిగేషన్ అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంతానికి సాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతులను కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు.

అక్షర విజేత

# తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం (కేజికేయెస్) కొమురవేల్లి నూతన మండల కమిటీ ఎన్నిక

ఏంవి రమణ కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు




**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని పద్మశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కొమురవెల్లి మండల నూతన మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ఏంవి రమణ సమక్షంలో ఏకగ్రీవంగాఎన్నుకున్నారు, మండల అధ్యక్షులుగా దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, తురాయి నవీన్ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి రాజు గౌడ్, మండల ఉపాధ్యక్షులుగా శివలింగ రమేష్ గౌడ్, తాళ్లపల్లి వెంకట్, మండల ప్రధాన కార్యదర్శిగా ఘనబోయిన నర్సింలు గౌడ్, మండల కోశాధికారిగా జనగామ శ్రీకాంత్ గౌడ్, సలహాదారులుగా శిక నర్సింలు గౌడ్, కార్యదర్శులు ఎంబి స్వామి గౌడ్, బుడిగె రమేష్ గౌడ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గా బూరుగు భరత్ గౌడ్, బత్తిని నర్సింలు గౌడ్ ప్రశాంత్ గౌడ్, సహాయ కార్యదర్శులు తాళ్లపల్లి కనకయ్య గౌడ్, పెద్ద అంజయ్య గౌడ్, కెజికేస్ మండల యూత్ అధ్యక్షులుగా కోయ్యడ నరేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు, అనంతరం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్, మండల కార్యదర్శి గనబోయిన నర్సింలు గౌడ్ లు మాట్లాడుతూ, మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతు, మేము మండలం గీత కార్మికుల సమస్యల పై పోరాడుతామని చెప్పారు, కల్లు గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మోటార్ సైకిలు, యేక్సు గ్రేషియో 10 లక్షలకు పెంచాలని 50 సంవత్సరాలు నిండిన గౌడ, కల్లు గీత కార్మికుల కు, పెన్షన్ ఇవ్వాలని, భూమి లేని గ్రామాలలో భూమి కేటాయించాలని అన్నారు, మా ఎన్నికకు సహకరించిన మండల గౌడ, కల్లు గీత కార్మికులకు మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోహెడ కొమరయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనగోని నరసింహులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పోతుగంటి లింగం గౌడ్, ఆకుల కనకయ్య గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లిపాటి కనకయ్య గౌడ్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ సోషల్ మీడియా హనుమండ్ల కాడి నవీన్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం: అంగన్వాడి టీచర్ బండ సుజాత

**అక్షర విజేత, కొమురవెల్లి:** తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి, కాల్షియం అధికంగా ఉంటుందని, అలాగే తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన ఆరగంటలోపు బిడ్డకు తల్లిపాలు తాగించాలని అంగన్వాడి టీచర్ బండ సుజాత అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం రోజున మండలంలోని రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ 9 నెలల గర్భవతులకు, బాలింతలకు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పుట్టిన పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఎలాంటి ద్రవపదార్థాలు తాగించ వద్దని, బిడ్డకు అవసరమైన విటమిన్స్, మినరల్స్ తల్లిపాలలో లభిస్తాయన్నారు. కొందరు తల్లులు సౌదర్యం తగ్గుతుందని, ఉద్యోగ రీత్యా మరికొందరు, పాశ్చాత్య సంస్కృతితో మరికొంతమంది పుట్టిన బిడ్డలకు పాలు ఇవ్వకుండా పోతపాలు అలవాటు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో, ఏఎన్ఎం సుహాసిని, రమ్య, ఉపాధ్యాయుడు వేణు, ఆశ వర్కర్ భారతి, ఆయా విజయ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అక్షర విజేత సిద్దిపేట** ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సీసీఎల్ఏ. తెలంగాణ గౌట్ టింగ్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం లో కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హొటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు. అనంతరం ఆయా మండలాల తహశీల్దార్లకు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు 15 రోజులుగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సిద్దిపేట,హుస్నాబాద్ ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి లు అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక

**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనంపై ఎంపీడీవో చెన్నయ్య ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు, అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఐదో తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు చేయవలసిన కార్యక్రమాలపై ఎంపీడీవో చెన్నయ్య అందరికీ అవగాహన కల్పించారు.గ్రామంలోని అందరిని సమావేశపరిచి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక, ఎంపీఓ రవికుమార్ , అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు,ఏపీఎం సాంబశివుడు, ఏపీఓ స్వామి ,పంచాయతీ కార్యదర్శులు, సీసీలు పాల్గొన్నారు




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాతూరు గ్రామంలో శనివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.పాతూరు గ్రామానికి చెందిన రుద్రారం పూజ తండ్రి రాములు 35వేల రూపాయలు,ఉప్పరి ఇస్తరి 60000 రూపాయల చెక్కులను మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,వారు కలసి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జి.నర్సింలు,ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు,గ్రామ అధ్యక్షులు బి.నర్సింలు,సి హెచ్.కనకయ్య,నర్సింలు, బాల్ రాజ్,నర్సింలు,శ్రీను, కర్ణకర్,కనకయ్య రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతోనే కాలనీ అభివృద్ధి సాధ్యం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** దుందిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ "లహరి గ్రీన్ పార్క్ అసోషియేషన్" ఆధ్వర్యంలో వృక్షో రక్షతి రక్షితః అనే థీమ్ తో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు కాలనీ వాసులంతా ఐకమత్యంగా పనిచేస్తే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కాలనీ అభివృద్ధి కోసం కావలసిన నిధులను వెచ్చించి కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు, విధి దీపాల వంటి వాటికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ప్రదీప్ రావ్, భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, లహరి గ్రీన్ పార్క్ అధ్యక్షులు శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు సిహెచ్.విష్ణు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెసరర్ రవీందర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్ఐ ధీకొండ రమేష్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతిని**ధిసిర్పూర్ టి మండలం భీమన్న గుడి సమీపంలో రైల్వే గేట్ కు వెళ్ళే మార్గంలో భారి వర్షాలకు అప్రోచ్ రోడ్లు పూర్తిగా గుంతలుగా మారింది. బురదలో ప్రయాణికులు గత పదిహేను రోజలుగా అనే ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గమనించిన సిర్పూర్ ఎస్ఐ ధీకొండ రమేష్శనివారం జేసిబి సహాయంతో రోడ్డు మరమ్మత్తులు చేపించి, ట్రాక్టర్లత మట్టి పోయించి గుంతలను పూడ్చారు. ఎస్ఐ ధీకొండ రమేష్ కు ప్రజలుఅభినందనలు తెలిపారు.



## తల్లిపాల వారోత్సవాలు తిరుమలాపూర్...



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ హేమ భార్గవి ఆదేశాల మేరకు అల్లాదుర్గం ప్రాజెక్టులోని పెద్ద శంకరంపేట కేంద్రం లోనీ అంగన్వాడి తిరుమలాపూర్ సెంటర్లో గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సూపర్వైజర్ భాగ్యమ్మ తెలిపారు.. నవజాతి శిశు వులకు తల్లిపాలే అమృతంలో సమానం ఆ పాలలో బిడ్డకు సరిపడే పోషకాలు ఉంటాయన్నారు.. బిడ్డ పుట్టిన అరగంట నుంచి గంటలోపు మొదటిసారి తల్లుపాలు ఇవ్వాలి మొదటి మూడు రోజులు బిడ్డకు ఈ పాల ద్వారా కొలస్ట్రామ్ అనే పోషక పదార్థం లభించడం వల్ల భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుందన్నారు.. బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిపాలే ముఖ్యం.. ఈ విషయంలో చాలామంది నిర్లక్ష్యం చేస్తున్నారు.. ఫలితంగా బిడ్డలు రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్నారు.. ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డలకు తల్లిపాలు పట్టడం లేదు... శరీర సౌందర్యం తగ్గుతుందని అపోహ తో చాలా మందిలో నేటికీ తమ పిల్లలకు డబ్బా పాలను తాగించడం వల్ల తల్లి పాల ద్వారా వచ్చే పోషకాలు వాళ్ళకి అందడం లేదని అన్నారు.. దీనిపై అవగాహన పెంచేందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూప. వసంత ఎంఎల్ఎంపి. జి రమాదేవి ఏఎన్ఎం. యు గంగామణి ఆశ. తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ




**అక్షరవిజేత కోదాడ** కోదాడ శనివారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హా స్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు ఈ సందర్భంగా వంద మంది పిల్లలకు స్వర్ణప్రాసనమందును ఉచితంగా అందజేశారు.ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర ,గడ్డం శ్రీ లక్ష్మీ ప్రసన్న.వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ఐపిసీ పబ్బగీత, యాదారాణిచక్ర శ్రీ, మేఘనాథ్, భరత్ ,ఓరుగంటి నిఖిల్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు

## తీసుకున్న అప్పు ఇవ్వమన్నందుకు హత్య చేసినా సరోజినీ

**రంగారెడ్డి**ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివ గంగా కాలనీలో నర్సమ్మ అనే మహిళ హత్యకు గురయింది. ఇంటి పక్కనే ఉంటున్న సరోజీనిఅనే మహిళకు నరసమ్మ 20 వేల అప్పు ఇచ్చింది ఆ డబ్బులు తిరిగి ఇవ్వమనడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఆవేశంలో పక్కనే ఉన్న స్తుతే తో నర్సమ్మ ముఖంపై సరోజినీ చితకబాదింది.దాంతో నర్సమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. నిందితురాలిని పోలిసులు అదుపులో తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన నారాయణఖేడ్ బిఆర్ఎస్ కార్యకర్తలు.

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.** నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని నారాయణఖేడ్ వచ్చిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి నువ్వుల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగినది. అనంతరం పూలతో అభిషేకం చేసి మాజీ శాసనసభ్యుల పైన వారికున్న అభిమానాన్ని చాటుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మనూరు మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు, నారాకేడు మండల మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ అభిషేక్ శెట్కార్, మాజీ కోషన్ సభ్యులు నవాబ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపిటిసి ముజామిల్, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్ సేట్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు నల్గొండ, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్ , నాయకులు మల్లేష్, అడివప్ప, గోవింద్, సంజు, శ్రీధర్ పటేల్, తాజా ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, సూర్య ప్రకాశ్ రెడ్డి, గణపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు



## విద్యాభివృద్ధికి సహకరించాలి

**– ఓనమాలు నేర్పిన విద్యాలయానికి సాయం అభినందనీయం**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న సుమారు 200 మంది విద్యార్థులకు ఆ ప్రాంతానికి చెందిన మూడు సంపత్ కుమార్ ఏర్పాటు చేసిన రూ.45వేల విలువచేసే నోటుపుస్తకాలు వాటర్ బాటిళ్లు విద్యోపకారణాలను శనివారం సీతారాంపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా చేతులమీదుగా పంపిణి చేయించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో సాబీర్ పాషా మాట్లాడుతూ పుట్టిన ఊరుకు ఓనమాలు నేర్పిన పాఠశాలకు తన వంతు సహకారం అందించాలని మూడ్ సంపత్ కుమార్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యపై మక్కువ పెంచుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి నూనావత్ గోవిందు, విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్, స్థానికులు, నాయకులు బోడ రాములు, బానోత్ నెహ్రు, మోహన్, భద్రు, వినోద్ కుమార్, సుక్కి, బాలు, పరుశరాం, చింటూ, గుమ్మడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి వీరభద్రం, హెచ్ఎంతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఆకాశంలో చుక్కలు చూపించిన నిరుద్యోగ క్యాలెండర్

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

**క్లారిటీ లేని క్యాలెండర్ తో నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు**


అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు శుక్రవారం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ లో ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఎన్ని ఖాళీలను పూర్తి చేయబోతున్నారు?మొత్తం ఎన్ని పోస్టులనీ భర్తీ చేయబోతున్నారు అని వివరాలు విడుదల చేయకపోవడం వల్ల నిరుద్యోగులను మోసం చేస్తున్నారు.జాబ్ క్యాలండర్ ను విడుదల చేసేటప్పుడు ఎవరైనా ఎప్పుడైనా ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు ఇస్తున్నారో స్పష్టమైన విధానాన్ని ప్రకటించడం అవసరం.ఇప్పటికే గందరగోళంలో ఉన్న నిరుద్యోగులు నిరాశలో ఉన్న నిరుద్యోగులు ఈ క్యాలెండర్ పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము స్పష్టమైన విధానపరమైన శాఖపరమైన పోస్టులతో జాబ్ కాలండర్ ని విడుదల చేసి తమ నిబద్ధతను చాటుకోవాలని కోరుతున్నాం.ఇప్పుడు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ల లో నోటిఫికేషన్ల డేట్లు, పరీక్షల డేట్లు తప్ప మరేమీ కనబడడం లేదని నిజంగా వీటిని పాటిస్తారా లేదో తెలియని గందరగోళము సృష్టించడం దాటవేయడం సిగ్గుచేటు నిజంగా నిరుద్యోగుల పట్ల బాధ్యత కలిగి ఉంటే వెంటనే శాఖపరమైన పోస్టులను తెలిపి వాటిని భర్తీ చేస్తామని భరోసా ఇవ్వాలి అప్పుడే జాబ్ కాలండర్ కి విలువ ఉంటుంది.



## సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ ఖమ్మం కు రాక.

**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కో- కన్వీనర్ గుగులోతు నెహ్రు నాయక్.**

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం నగరంలో సేవాలాల్ సేన జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి సేవాలాల్ సేన జిల్లా కో- కన్వీనర్ గుగులోతు నెహ్రు నాయక్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 4వ తారీఖు ఆదివారం ఉదయం 11 గంటలకు సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ ఖమ్మం నగరానికి వస్తున్నారని తెలిపారు . ఆగస్టు 9న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లాలో నిర్వహించబడుతున్నాయి అని అలాగే లంబాడీల పండుగ అయిన తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని మరియు జనాభా దామాషా ప్రకారం గా గిరిజనులకు రావలసిన 12 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని , తండాలను గ్రామపంచాయతీలుగా అలాగే గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా నోటిపై చేయాలి . జీవో నెంబర్ 33 ను పునరుద్ధరించాలి . గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి . ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అమలుపరచాలని ఇలాంటి మరికొన్ని సమస్యలపై మాట్లాడి ముందు ముందు సేవాలాల్ సేన చేసే కార్యక్రమాలను గురించి ఉద్దేశిస్తారని తెలిపారు . కావున లంబాడీల సోదరి సోదరీమణులు మరియు సేవాలాల్ సేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాలేరు ఇన్చార్జి బద్రు నాయక్ , ఖమ్మం రూరల్ మండల గౌరవ అధ్యక్షుడు బానోత్ పృథ్వి నాయక్ , రమేష్ , రామ్మూర్తి , మహేందర్ , మోహన్ , రవీ , రవీందర్ , కవిత , పీకమ్మ , సుశీల , ఇస్లావత్ బాసింగ్ నాయక్ , భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు .



అక్షర విజేత

# సెంట్రల్ లైటింగ్ పనులు మొత్తం డొల్ల

**నాసిరకం ఇసుకతో డివైడర్ కట్టుబడి**

**అడ్డు అదుపు లేని నిర్లక్ష్యం**

**పట్టించుకోని అధికార గణం**

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పట్టణానికి సెంట్రల్ లైటింగ్ వస్తుందంటే సంబరపడ్డ ప్రజానీకానికి అంతా నిరాశగానే ఉంది. అశ్వారావుపేట టు ఖమ్మం మార్గంలో సెంట్రల్ లైటింగ్ పేరుతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణి, అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా నాసిరకం దుబ్బ ఇసుకతో పనులు చేస్తున్నారని. అధికారులు ఏం చేస్తున్నారు లేక కాంట్రాక్టర్లకు అధికారులకు లాలోచీలు ఏమన్నా ఉన్నాయా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా
అశ్వారావుపేట టూ భద్రాచలం మార్గంలో.

రోడ్డుకు ఇరువైపులా తీసిన కందకాలవలన వ్యాపారస్తులు భారీ లారీ వాహనాలను సైతం.నడిరోడ్డుపై ఆపి అన్లోడింగ్ చేపించుకోవటం వలన.పాదచారులు వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నామని. ఎంత ట్రాఫిక్ జామ్ అయినా పోలీసు అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం.? అని పలువురు ఆరోపిస్తున్నారు. భద్రాచలం రోడ్డులో దొంతుకుంట చెరువు నుండి వెళ్లే కాలవపై నిర్మించిన కల్వర్టుకు, రోడ్డుకు ఇరువైపులా తవ్విన ప్రదేశంలో నాణ్యమైన మట్టి, గ్రావెల్ నింపాల్సి ఉండగా చెత్తా చెదారంతో నిండిన నిరుపేయంగా పడిన డంపింగ్ మట్టిని సేకరించి కల్వర్టుకు అటూ ఇటూ నింపారు. దీంతో స్థానికులు ఇదేమి



సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు అంటూ తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కల్వర్టు నిర్మాణ పనుల్లో నాసిరకం మట్టిని వాడకూడదని, నాణ్యమైన గ్రావెల్ మాత్రమే వాడాలనే నిబంధనలు ఉన్నాయని, కానీ సదరు కాంట్రాక్టర్లు అవి ఏమీ పట్టించుకోకుండా ఏదో ఒకటి నింపేసి చేతులు దులుపుకుందామని చూస్తున్నారని, ఇటువంటి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సెంట్రల్ లైటింగ్ నిర్వహణపై ఆర్ అండ్ బి అధికారులు అశ్వారావుపేట ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.అధికారులు ఈ పనుల్లో నాణ్యత ఎంతవరకు ఉంటుందో చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు, అక్షర విజేత రిపోర్టర్ రిటైర్డ్ ఆర్ అండ్ బి ఏఈని శారవాణి ద్వారా అడుగుదామని ప్రయత్నిస్తే ఫోను అందుబాటులో లేదు. ఈ సెంట్రల్ లైటింగ్ కొరకు కట్టే డివైడర్లు ఎంత నాణ్యంగా ఉంటాయో వేచి చూడాల్సిందే..?

# జఠిలమైన సమస్యలలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ఒకటి

**దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు కంచెఅంజి**

**అక్షరవిజేత,పెబ్బేరు:**భారతీయజనతాపార్టీ పెబ్బేరు పట్టణ,రూరల్ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ,మందకృష్ణమాదిగ పోరాట ఫలితంగా దేశ ప్రధాన న్యాయస్థానంలో ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం సంతోసించదగ్గ విషయమని మండల బీజేపీ నాయకులు ఆనందవ్యక్తం చేశారు.శనివారం ఇట్టి విషయాన్ని పురస్కరించుకుని సుభాష్ చౌరస్తాలో మోదీ,మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కంచె అంజి మాట్లాడుతూ ఆయా రాష్ట్రల పరిదీలలో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ చేయాలని తీర్పు రావడం జరిగిందని,గత 30 ఏళ్ల నుంచి అనేక పార్టీలు వర్గీకరణ అంశంపై హామీలు ఇస్తూ దళితులను మోసం చేస్తూ వచ్చాయన్నారు.గత యాభైఐదు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పార్టీ రాజకీయంగా దళితులను కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే వాడుకొని, ఇప్పటి వరకు వారి ఉపకులాల వర్గీకరణ చేయకుండా అణిచివేసే ప్రయత్నం చేశాయన్నారు.అనతి కాలంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో జటిలమైన సమస్యలలో,ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వచ్చారన్నారు. అటువంటి సమస్యలలో కాశ్మీర్ 370 ఆర్టికల్,త్రిబుల్ తలాక్,మహిళా బిల్లు, అయోధ్యరామాలయం లాంటి ఎన్నో జఠిలమైన సమస్యలు ఉన్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 55 సంవత్సరాల్లో ఎటువంటి సమస్యలు పరిష్కరించలేదన్నారు.నరేంద్ర మోదీ



ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని సమస్యలు ఒక్కొక్కటి చిక్కుముడి విప్పుతూ,ఇప్పుడు దేశంలో అణగారిన వర్గాలైన దళిత సామాజిక వర్గానికి ఏ బి సి డి ల వర్గీకరణ చేయాలని మంద కృష్ణ మాదిగ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచి న్యాయవ్యవస్థకు కావాల్సిన అన్ని ఆధారాలు సమర్పించి సుప్రీంకోర్టులో దళితులకు అనుకూలంగా తీర్పు వచ్చే విధంగా ప్రయత్నం చేసిన నరేంద్ర మోడీకి,మందకృష్ణ మాదిగ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గౌనివేమారెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,రూరల్ అధ్యక్షులు నారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్,జిల్లా విద్యా సెల్ కన్వీనర్ నరసింహ నాయుడు ,క్రాంతికుమార్,శివ,రాఘవేంద్ర,శ్రీకాంత్,కుబేర్, నాగరాజు,రమేష్,గంధం శివ,రాముడు,మల్లేష్,రాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.**

**అక్షర విజేత దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలో నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జాబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించి నిరుద్యోగుల కళ్ళల్లో ఆనందాలను నింపిన సందర్భంగా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్ధి కాక రమేష్ ఆద్వర్యంలో. సీఎం రేవంత్ రెడ్డి. చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. గత పది సంవత్సరాలుగా బి ఆర్ యస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నోటిఫికేషన్ లు ఇవ్వకుండా, అరకొర ఇచ్చిన నోటిఫికేషన్ లకు పేపర్ లికేజీలు చేస్తూ నిరుద్యోగులకు తీవ్ర నిరాశ కలగచేసి అనేకమంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం అయింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రధానంగా నేడు నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ అసెంబ్లీ లో ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క. చేతుల మీదుగా ఇరవై రకాల డిపార్ట్మెంట్ లకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నా నిబద్ధత ఎంతో హర్శించదగిన విషయమని కాక రమేష్ కొనియాడారు. ఇప్పటికే నిరుద్యోగులకు వైద్య,విద్య,పోలీసు శాఖలో నోటిఫికేషన్ లు విడుదల చేసి పరీక్షలు సజావుగా నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తూ నిరుద్యోగుల పక్షాన అండగా నిలబడి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క,



వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణకి. నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్న యువజన కాంగ్రెస్ పార్టీ దమ్మపేట మండల అధ్యక్ష అభ్యర్ధి కాక రమేష్. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొండ్రు శ్రావణ్, పొట్ట వెంకటరావు,కొండ్రు సాయి, కోర్స శ్రావణ్, మోకాళ్ల వితేజ్, కూరం సతీష్, వల్లేపు రాజు, శివనాగ రాజు, సోయం చరణ్, దిలీప్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# 'అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసనం'



**అక్షరవిజేత కోదాడ**కోదాడ మండల పరిధిలోని తొగరాయి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు 6నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ. బాలింతలకు తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. చిన్నారులకు వేసే టీకాల విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అలివేలు మంగ ,పద్మ, మనమ్మ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రధాన ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి ఏర్పాట్లు




**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో క్రిటికల్ కేర్ భవనం నిర్మించేందుకు అనుమతులు లభించాయి. ఇప్పటికే నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 23.75 కోట్ల రూపాయలు కేటాయించగా టెండర్లు కూడా పూర్తయ్యాయి. ఇందుకకుగాను జి ప్లస్ త్రీ గా నిర్మించేందుకు కార్డియాలజీ విభాగం ఎదుట స్థలాన్ని కేటాయించారు ప్రస్తుతం ఇ క్కడ రిటైర్డ్ ఆర్మీ ఈ సి హెచ్ ఎస్ ఆసుపత్రి ఉండగా అధికారులు ఖాళీ చేయించి శిదిల భవనాలను కూల్చి వేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోదాడలో 18న ముత్యాలమ్మ తల్లి (బోనాలు)పండుగ

**అక్షరవిజేత కోదాడ**కోదాడలో ఈనెల 18న ఆదివారం ముత్యాలమ్మ తల్లి శ్రావణమాస బోనాలు పండుగ నిర్వహించనున్నట్లు రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ పెద్దలు శనివారం అమ్మవారి ఆలయ ఆవరణలో సమావేశమై నిర్ణయించినారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకల్లో పట్టణ ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించిమొక్కులుచెల్లించుకోవాలన్నారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సమావేశంలో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు వట్టివెళ్ళ.రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య,చింతలపాటి. సైదయ్య, వేముల. రాముడు,కోట. వెంకటేశ్వరరావు,గుండెల. సూర్యనారాయణ, గంధం. పాండు, నాగయ్య, సన్నీరు. మురళి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు



## పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**ఎమ్మెల్యేను కలిసిన కోదాడ మున్సిపల్ పాలకవర్గం**



**అక్షరవిజేత కోదాడ**కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు కౌన్సిలర్లతో కలిసి హైదరాబాదులో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు లేకపోవడంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడుతుందని ప్రభుత్వ నుండి నిధులు మంజూరు చేయించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంధం. యాదగిరి, షాబుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, సుశీల రాజు,స్వామి నాయక్, లలిత తదితరులు పాల్గొన్నారు

## కోనోకార్పస్ చెట్ల వల్ల ప్రజలకు ఇబ్బంది

**అక్షర విజేత గద్వాల్ టౌన్** జిల్లా కేంద్రంలోని 18వ,




వార్డులో మరియు జిల్లా కేంద్రంలో, పట్టణ ప్రకృతి వనం మర వాటర్ ట్యాంక్ పార్కులలో వృద్ధులు ,పిల్లలు, పెద్దలు అందరూ వాకింగ్ చేస్తూ సేద తీరుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వస్తూ ఉంటారు కానీ పార్క్ లో ఉన్న, కనీసం పక్షి కూడా వాలని అత్యంత ప్రమాదకరమైన, శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతున్న కోనోకార్పస్ చెట్ల వల్ల ప్రజలు ఆరోగ్యానికి బదులుగా అనారోగ్యానికి గురవుతున్నారు. తమ శ్వాసకోశ వ్యాధులకు ఈ చెట్లు కారణమవుతున్నాయని గమనించిన కాలనీవాసులు ఇట్టి మొక్కలను తొలగించి వీటి స్థానంలో చక్కటి ఆక్సిజన్ ఇచ్చి, ఆరోగ్యాన్ని కాపాడే మొక్కలు నాటాలని 18వ వార్డు ప్రజలు, గద్వాల పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను, మున్సిపల్ అధికారులను మన వార్డు మన, మన శుభ్రత మన ఆరోగ్యం టీం సభ్యులు సోషల్ మీడియా ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరుచున్నారు

## నేడు కూరగాయల మార్కెట్ బంద్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలో శనివారం కూరగాయల మార్కెట్ బంద్ చేయటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల వ్యాపారి ఆరుట్ల గణేశ్ అనారోగ్యంతో మరణించిగాఆయన మృతికి సంతాపంగా ఒక రోజు బంద్ పాటిస్తున్నట్లు వెజిటేబుల్ మార్చింట్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయం తెలియని పట్టణవాసులు మార్కెట్కు వచ్చి కూరగాయలు ఎక్కడా దొరకకపోవడంతో వెనుదిరిగి వెళు _న్నారు. మార్కెట్ తిరిగి ఆదివారం యధావిధిగా కొనసాగుతుందన్నారు.



# గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం

**భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ఐపీఎస్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల**




**అక్షర విజేత భద్రాచలం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం అనే కార్యక్రమం తో యువతలో చైతన్యాన్ని నింపడానికి డివైఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది, అందులో భాగంగా ఈరోజు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ఐపీఎస్ చేతుల మీదుగా మాదకద్రవ్యాల వినియోగం వద్దు అనే పోస్టర్ విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు. కాలంగి హరికృష్ణ. మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం, దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు, గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుంది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించనుంది, దీనికి తోడు ప్రభుత్వం కూడా వీటిని పూర్తిగా నిషేధించే విధంగా చట్టం చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తుంది, అంతేకాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో.ప్రత్యేకంగా ఏజన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు వివిధ రాష్ట్రాల సరిహద్దుల నుంచి పూర్తిగా విస్తరిస్తున్నాయి బడి పిల్లల నుంచి కాలేజీ వరకు ఈ మహమ్మారి చేరుకుంది, బడి పిల్లల నుంచి యూనివర్సిటీ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు వ్యాపారవేతలే, కాకుండా మధ్య తరగతి ఈ మత్తు మహమ్మారికి బానిసలౌతున్నారు, సామాజిక న్యాయం, సాధికారతపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయి నివేదిక ప్రకారం రాష్ట్రంలో 29 లక్షల మంది మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిసింది, గంజాయి కొనడానికి డబ్బుల్వి లేదని కన్నవారిని కడ తీర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి, పూర్తిస్థాయిలో మధిర నియోజక వర్గం, జిల్లా లో ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్య సంస్థలలో సదస్సులు ప్రభుత్వం నిర్వహించాలని పూర్తి అవగాహన తీసుకురావాలని మాదకద్రవ్యాలు వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని పీడియాట్లు నమోదు చేయాలని యువతను కాపాడాలని ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు డివైఎఫ్ఐ జిల్లాలో ఈనెల 01 నుంచి ఆగస్టు 18 వరకు జిల్లాలో సదస్సులు ర్యాలీలు మరియు సంతకాలను సేకరణలు సేకరించి గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై యువతను మంచి దారిలో నడిపించేందుకు సయశక్తుల ప్రయత్నం చేస్తామని అన్నారు.భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ఐపీఎస్ వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ తీసుకున్న నిర్ణయం మంచిది, గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలంటే జిల్లాలో ఉన్న అందరి సాకారం అవసరమని గంజాయి మొక్కలు నాటే వారిపై డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చట్టపరమైన కేసులు నమోదు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తీసుకున్న గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం యువతను ఈ మాదక ద్రవ్యాల పై చెడు దారిన పట్టకుండా అందరి సహాయ సహకారాలు అవసరమని డివైఎఫ్ఐ నిర్వహించే సదస్సులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్ తదితరులు పాల్గొన్నారు,

## బదిలీపై వెళ్తున్న సబ్ ట్రెజరీ అధికారి వెంకన్నకు ఘనంగా వీడ్కోలు

**అంకిత భావంతో పని చేసిన ఉద్యోగులకు అన్ని వేళల ఆదరణ**

**అక్షరవిజేత కోదాడ** అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు అనివేళలా ఆదరణ ఉంటుందని కోదాడ అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఏం. షరీఫ్ బాబా అన్నారు. శనివారం కోదాడ ఎస్ టి ఓ కార్యాలయంలో సుదీర్ఘకాలం ట్రెజరీ అధికారికగా పనిచేసి సాధారణ బదిలీల్లో సూర్యాపేట ట్రెజరీ కార్యాలయానికి బదిలీ అయిన వెంకన్నకు తోటి ఉద్యోగులు ఏర్పాటుచేసిన వీడ్కోలు అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ టి ఓ గా వెంకన్న చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పూలమాలలు శాలువా మెమెంటులతో వెంకన్నను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన ఎస్టీఓ శ్రీనివాసరావు, సీనియర్ అకౌంటెంట్ బలరాం, సిబ్బంది సతీష్, రమాదేవి, సుజాత,సాజిద్ బాబా, సామ్రాజ్యం, పలు సంఘాల ఉద్యోగులు మొక్క శ్రీనివాస్, రూప్ల నాయక్, అంజిరెడ్డి, విద్యాసాగర్, టీఎన్జీవో ఉద్యోగుల సంఘం నాయకులు ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయం నుండి బదిలీ అయిన సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాస్ రావు ను కు కూడా వీడ్కోలు నిర్వహించారు




## వెనుకబడ్డ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**అక్షర విజేత గద్వాల్ టౌన్** అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన మాజీ జెడ్పి చైర్పర్సన్ సరితా తిరుపతయ్యఎస్ సి వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు కాంగ్రెస్ పార్టీ స్వాగతీస్తుందని మాజీ జెడ్పి చైర్పర్సన్ సరితా తిరుపతయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రం లోని అంబెద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ కేశవ్ , సరితా తిరుపతయ్య అద్వర్యం లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... దేశం లో పది సంవత్సరాలుగా ఎస్ సి వర్గీకరణకు బిజెపి అడ్డుపడిందని , బిజెపి ఎస్సీ లకు ఎలాంటి లబ్ది చేకూర్చలేదని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లోనే బట్టు విక్రమార్క, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ లు సుప్రీం కోర్ట్ లో తీర్పు అనుకూలంగా రావడానికి ప్రయత్నం చేసారని ఆమె తెలిపారు. అణగారిన వర్గాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని, సుప్రీమ్ కోర్టు తీర్పు వెలువడిన వెంటనే అసెంబ్లీ లో ఎస్ సి వర్గీకరణ రాష్ట్రం లో చేపడుతామని సి ఎం హామీ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. తెలంగాణ లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందరికి దక్కే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్, లక్ష్మీ దేవి , కొటేశ్,మధుసూదన్ బాబు, శారదా సురేష్, నాగరాజు, ఇస్సాక్ , పులిపాటి వెంకటేష్, ఆనంద్ , జగదీష్, శ్రీనివాస్ గౌడ్, యల్లప్ప,తిరుమల్, రంజిత్, కమ్మరి రాము, భాస్కర్ రెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్, లక్ష్మణ్, శంకర్,



# వరి నాట్లు వేస్తున్న రైతులతో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**మహిళా రైతు పాడిన పాటను ఆసక్తిగా విన్న పొన్నం ప్రభాకర్**

**అక్షర విజేత: చిగురుమామిడి:**చిగురుమామిడి మండలం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు.మండలంలోని చిన్న ములకనూర్ లో రహదారి పక్కన ఆగి వరి నాట్లు వేస్తున్న రైతులతో ముచ్చటించారు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ చేసిందని ఇప్పటికే లక్ష ,లక్ష 50 వేల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తయిందని వారికి వెల్లడించారు.ఒక వేళ రైతు రుణమాఫీ కానీ వారు ఎవరైనా ఉంటే మండల వ్యవసాయధికారిని కలిసి వివరాలు ఇవ్వాలని రైతులకు సూచించారుతమ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని.గతంలో పంట నష్టపోయిన వారికి ఎలాంటి నష్ట పరిహారం వచ్చేది కాదని తెలిపారు.వరి నాట్లు ఎలా జరుగుతున్నాయని , వ్యవసాయ పనులు జరుగుతున్న తీరు పై ఆరా తీశారు.వ్యవసాయ పనుల్లో మహిళా రైతు పాడిన పాటను ఆసక్తిగా గమనించారు.ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను



మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.. సమస్య పరిష్కారం పై అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణు తదితర నాయకులు ఉన్నారు

# 300 మందికి ఉచితంగా 2డి ఎకో పరీక్షలు చేసిన ప్రముఖ డాక్టర్ పేర్ల హ ర్ష తేజ

**ఆహారం మార్పు ద్వారానే ఆరోగ్యం సురక్షితం –**

**స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు గట్టినేని సురేష్.**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :–**అనారోగ్యానికి దూరంగా వుండాలంటే ప్రతి రోజూ సరైన వ్యాయామంతో పాటు, సమతుల్యం కలిగిన ఆహార నియమాలు పాటించడం ద్వారా జీవిత కాలం ప్రతి వ్యక్తి సంతోషంగా జీవితం గడపవచ్చు అని స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు గట్టినేని సురేష్, సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం ఖమ్మం మంచికంటి పంక్షన్ లో వైద్య శిబిరం జయప్రదంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం మారుతున్న తరుణంలో మంచి ఆరోగ్య ఆహారం తీసుకోకుండా నేటి యువతరం పాస్ట్ ఫుడ్ కు అలవాటు పడ్డారని దిని ఫలితంగా తక్కువ వయస్సులోనే తీవ్రమైన అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టూముడుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ రోజుకు పెరుగుతున్న జింక్ ఫుడ్ ఫలితంగా కేన్సర్ పెద్ద ఎత్తున పెరుగుతుంది అని, రాబోయే కాలంలో క్యాన్సర్ మరింత విజృంభించక ముందే మనిషి మేలుకోవాలని సూచించారు. ప్రతి రోజూ వ్యాయామాన్ని జీవితంలో ఒక భాగం చేసుకోవాలి అని కోరారు. బలమైన ఆహారం, సమతుల్యంగా వుండే ఆహారం తీసుకోవడం ద్వారా గుండెపోటుకు గురి కావడం చూసుకోవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు.



రాబోయే కాలంలో మరిన్ని సేవలు పెంచాలని వారు సూచించారు. మెడికల్ క్యాంపులో 300 మంది ప్రజలకు గుండెకు సంబంధించిన 2డి ఎకో పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రముఖ డాక్టర్ పేర్ల హర్షతేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, గుమ్మడి రాఘవేంద్ర, డొగుపర్తి కృష్ణ సుమంత్ 400 మంది పేషెంట్లకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా విలువైన మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు చీకటి భారివి, కొల్లి ఆనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు ఆధ్వర్యంలో బిపి, షుగర్, పక్షవాతం పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసురావు, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, నర్రా రమేష్, పి వాసు, అఫ్జల్ , అరుణ , పి కృష్ణారావు, టి జనార్ధన్, వెంకట్రావు, మెహన్, %జన% భద్రం , గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి భౌతిక కాయానికి నివాళి

**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన పేటగౌడ మన్నెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నూర్ పాషా,రాజు నాయుడు, ఎస రాము,నల్లగట్ట రాము,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# నిజాయితిని చాటుకున్న హెూంగార్డ్ విష్ణు

**అక్షర విజేత గద్వాల్ టౌన్**ట్రాఫిక్ ఎస్సై చేతులమీదుగా ఫోన్ అప్పగింత గద్వాల పట్టణంలోని రాజీవ్ మార్గ్ నందు శనివారం హెూంగార్డ్ విష్ణు విధులు నిర్వర్తిస్తున్న సమయం లో బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తి మొబైల్ అనుకోకుండా ఆ వ్యక్తి ప్యాంట్ వెనుక జేబులో నుండి కిందకు పడిపోయింది. అప్పుడే అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ కు కనపడటం తో ఆ మొబైల్ ను తీసుకుని ట్రాఫిక్ కార్యాలయం లో ఉన్న ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు చేతికి ఇవ్వడం జరిగింది.ఆ వ్యక్తి తన మొబైల్ కు కాల్ చేయడంతో నీ మొబైల్ ఇక్కడ ఉంది రండి అని




చెప్పడంతో ఆ వ్యక్తి ఆ మొబైల్ కి సంబంధించిన బాక్స్ మరియు ఇన్సూరెన్స్ పత్రాలు చూపించడంతో తనదే అని నిర్ధారణ కావడంతో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు హెూంగార్డ్ విష్ణు చేతుల మీదుగా ఆ వ్యక్తికి మొబైల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తన నిజాయితీని చాటుకున్న హెూంగార్డును ట్రాఫిక్ ఎస్ఐ అభినందించారు. అనంతరం మొబైల్ పడెసుకున్న వ్యక్తి ట్రాఫిక్ ఎస్ఐకి మరియు హెూంగార్డ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటిన డీఎస్పీ

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా



కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్లలో టౌన్ సీఐ శంకరయ్యతో కలిసిమొక్కలు నాటారు. డీఎస్పీ మాట్లాడుతూ, నేడు మొక్కలు నాటడం ద్వారా రేపటి తరానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించేందుకు కృషిచేసిన వారమవుతామన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటాలని సూచించారు.

## డాక్టర్ బి అనురాధ ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కత్తుల బాపురెడ్డి

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట సెకండ్ ఎడిషన్ ఆఫ్ మారథాన్ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు రన్నర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించి గ్రాండ్ సక్సెస్ అయినందుకు రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కత్తుల బాపురెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజు, శనివారం రోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్ ని, అడిషనల్ డీసీపీ యస్, మల్లారెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి ఈవెంట్ సక్సెస్ అయినందుకు ధన్యవాదాలు తెలిపి ఇరువురు అధికారులకు మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ప్రతిరోజు ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక గంట సమయం కేటాయించాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం కావాలి...



**అక్షర విజేత గద్వాల్ టౌన్** మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దం కావాలని మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య తమ అనుచర వర్గానికి పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి న్యాయం చేసేందుకు గాను కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఎవరు ఎక్కడ అధైర్య పడవద్దని పిలుపునిస్తూ..

## గర్భిణీలకు పౌష్టిక ఆహారం అవసరం



అక్షర విజేత సిద్దిపేట
గర్భిణీలకు తగిన పౌష్టికాహారం అవసరమని సిద్దిపేట 5వ వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహారం అందించారు. కౌన్సిలర్ వినోద్ గౌడ్ మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదలకు గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఛాయా, సూపర్వైజర్ స్వప్న టీచర్లు జ్యోతి, చంద్రకళ, స్వప్న, ఏ ఎన్ ఎం షాహీన్ సుల్తానా, ఆషా పాల్గొన్నారు.

## ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని సందర్శించిన ఇన్చార్జి కమిషనర్ ప్రేరణ

అక్షర విజేత సిద్దిపేటఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ స్థానిక పట్టణంలోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని అధికారులతో కలిసి పరిశీలించారు. వీధి కుక్కల జనన నియంత్రణ కొరకై మరల వినియోగంలోకి తీసుకురావడానికి పారిశుద్ధ్యం నిర్వహణ, విద్యుత్,నీటి సరఫరా సదుపాయాలను పరిశీలించారు. వీధి కుక్కలకు జనన నియంత్రణ జరిపే ఆపరేషన్ థియేటర్ మరియు ఆపరేషన్ అనంతరం కుక్కలను కుక్కలను భద్రపరచి గదులను , వాష్ రూం లను పరిశీలించారు. పట్టణ ప్రజలు సైతం వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని చిన్న పిల్లలను మరియు వయో వృద్ధులను సైతం ఒంటరిగా బయట వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు.వారి వెంట అన్వేష్ రెడ్డి ఎ ఈ ,సతీష్,మాధవి సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

అక్షరవిజేత,కంగ్టి :ఈరోజు జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్



వెంకటేశ్వర్లు గారు కంగ్టి మండలం లోని జెడ్ పి హెచ్ ఎస్ కంగ్టి మరియు కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు మరియు కంగ్టి కాంప్లెక్స్ సమావేశం లో పాల్గొని ఉపాధ్యాయులను మాట్లాడుతూ విధులను సక్రమంగా భరించాలి నిర్లక్ష్యం వహించే రాదని నేషనల్ అచీవ్మెంట్ సర్వే లో భాగంగా విద్యార్థులు అభ్యాసన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు సమయపాలన పాటించాలని చూపించారు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కంగ్టి లో మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించారు

## సిరిపురంలో దళితుల ధర్నా

కోదాడనడిగూడెం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిరిపురం గ్రామానికి చెందిన దళితులు ధర్నాకు దిగారు. సిరిపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 311లో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని నిరసన వ్యక్తం చేసారు. ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలతో నిరసన తెలిపారు. కబ్జాదారుల పై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి,ప్రభుత్వ భూమి అన్ని బోర్డు పెట్టిన భూమిని ముగ్గురు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.

# సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

అక్షర విజేత సిద్దిపేట
విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి. విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి.పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలి.ఇన్ఫర్మేషన్ వ్యవస్థను బలపరుచుకోవాలి.ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి.అధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలి విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి.ప్రతి దరఖాస్తుదారునితో తప్పకుండా సంబంధిత ఇన్స్పెక్టర్ మాట్లాడాలి.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు.

గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు.
పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఆగస్టు 15 తర్వాత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ మెడికల్ టెస్టు చేయించుకోవాలని తెలిపారు.స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు.విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐలు కొమురయ్య, చంద్రయ్య,ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, ఏఎస్ఐలు శ్రీనివాస్, ముజీబ్ హెడ్ కానిస్టేబుళు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు

-వల్లాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ విజ్ఞప్తి మేరకు
-ఉపముఖ్యమంత్రి బట్టి ఆశీస్సులు మరియు కృషితో

అక్షర విజేత ముదిగొండ:-ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వల్లాపురం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి మేరకు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, మరియు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారు, ఆశీస్సులు మరియు కృషితో

1:- శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం నిర్మాణం
2:-శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం
3:-విమాన గోపురం మరియు గర్భాలయ నిర్మాణం
4:-ఎంట్రన్స్ దేవాలయ ఆర్చ్ గేట్ నిర్మాణం
5:- డోర్ మెంటరీ హాల్స్ నిర్మాణం
6:- దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం
7:- మూత్ర మరియు మలవిసర్జన శాలలు నిర్మాణం
8:-వాహనశాల నిర్మాణం
9:-పాకశాల మరియు స్టోర్ రూమ్ నిర్మాణం
10:- కళ్యాణ మండపం నిర్మాణం
11:- యాగశాల మరియు నవగ్రహ మండపం నిర్మాణం
12:- తీర్థప్రసాదాలు తయారు చేయు గది నిర్మాణం

ఇట్టి నిర్మాణ మరియు అభివృద్ధి పనులకు 3కోట్ల 23 లక్షల 50 వేలు రూపాయలతో దేవాదాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో ఈ రోజున జీవో విడుదల అవటం జరిగింది



# జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లో ఉన్న ఆర్డీయస్ ఆయకట్టు కింద వరి నారు మొలక

తక్షర విజేత గద్వాల్ టౌన్ వేసుకొనేందుకు,మరియు డిస్టిబ్యూటరీ 22, 23, 24 మొదలుకొని చివరి ఆయకట్టు వరకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. కర్నాటక రాష్ట్రం లో వర్షాలు కురిసి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆర్డీయస్ కాలువకు నీళ్లు వదిలిన.. అది కేవలం రైతులకు నిరాశగానే మిగిలింది. పది పార్టీలు అధికారంలోకి వచ్చి వెళ్లినా చివరి ఆయకట్టు వరకు నీళు అందని పరిస్థితి ఆర్డీయస్ కు ఉంది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తుమ్మిల్ల ఎత్తిపోతల పథకం రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. కనీసం తుంగభద్రా నదిలో నీరు పారుతున్న సమయంలోనైనా ఆర్డీఎస్ కాల్వకు నీళ్లు ఎత్తిపోస్తే కనీసం ఎండుతున్న పంటలకు నీటి తడులను పెట్టుకునే అవకాశం ఉంది. పత్తి, మిరప, కంది,వేరు శనగ, కొర్ర,మొక్కజొన్న, వరి తదితర పంటలు వర్షాలు లేక రెండు నెలలుగా ఎండుతున్నాయి. ఆర్డీఎస్ ఆయకట్టు కింద ఉన్న రైతులను ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు, రాజకీయ లబ్ధి కోసం కాకుండా, స్వార్థానికి పరిపాలన కొనసాగించకుండా.. రైతుల కోసం పట్టించుకొని వీలైనంత త్వరలో చివరి ఆయకట్టు వరకు ఆర్డిఎస్ వాట కింద అలాగే తుమ్మిల్ల ఎత్తిపోతల పథకం కింద ఆర్డియస్ ఆయకట్టు చివరి వరకు నీరు పారే విధంగా ప్రభుత్వ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా నాయకులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు తీసుకొని రైతులకు మేలు చేయాలని ఆర్డీఎస్ ఆయకట్టు కింద రైతులు కోరుతున్నారు.